మీరే రిపోర్టర్ | క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి వార్తలు పంపండి

# G న్యూస్
Telugu Daily

| కరీంనగర్ | సంపుటి : 1 | సంచిక :53| గురువారం | 29 జనవరి 2026 | పేజీలు : 08 | వెల : 5



వాంటెడ్ రిపోర్టర్స్

ఆంధ్ర, తెలంగాణ, రాష్ట్రాల్లో విస్తరిస్తున్న G NEWS తెలుగు డిజిటల్ దినపత్రిక, ఛానల్ లో పనిచేయుటకు జిల్లా ఇన్‌చార్జిలు, నియోజకవర్గ, మండలాల రిపోర్టర్లు కావలెను..

పూర్తి వివరాలకు
9581766888
వాట్సాప్ చేయండి




# మహా విషాదం

**కుప్పకూలిన డిప్యూటీ సీఎం విమానం ■ అజిత్‌పవార్‌తో పాటు ఐదుగురు దుర్మరణం**

మహారాష్ట్ర రాజకీయాల్లో ఓ షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. డిప్యూటీ సీఎం అజిత్ పవార్(66) ప్రయాణిస్తున్న విమానం క్రాష్ అయింది. ముంబై నుంచి బారామతి వెళ్తున్న ఈ ప్రైవేట్ ఎయిర్‌క్రాఫ్ట్ బుధవారం ఉదయం 8:45 గంటల సమయంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేస్తున్న సమయంలో కూలిపోగా.. వెంటనే భారీ మంటలు చెలరేగి కాలి బూడిదైంది. ఈ ఘటనలో ఆయనతోపాటు విమానంలో ఉన్న డిప్యూటీ సీఎంతో పాటు మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన యావత్తు దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. అజిత్ పవార్ మరణవార్త తెలుసుకున్న ఆయన కుటుంబ సభ్యులు ఢిల్లీ నుంచి బారామతికి బయలు దేరారు. అజిత్ పవార్ మృతిపట్ల ప్రధాని, మోదీ, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, ఇతర రాష్ట్రాల సీఎంలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.



- ఎమర్జెన్సీ ల్యాండింగ్ సమయంలో ప్రమాదం
- రాయిని ఢీకొట్టి రెండు ముక్కలైన విమానం
- తోక భాగం మినహా విమానం దగ్ధం
- మహారాష్ట్రలో ఘోర విషాదం

4

# క్లీన్‌స్వీప్ లక్ష్యం

## మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం

**పార్టీ పనితీరు, గెలుపు అవకాశాలు లక్ష్యంగా ఎంపిక**

**పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ఆధ్వర్యంలో అభ్యర్థుల ఎంపిక**

- మున్సిపల్ ఎన్నికలను కాంగ్రెస్ సీరియస్‌గానే తీసుకుంది
- సీఎం లేనప్పుడు మంత్రులు తనను కలవడంలో తప్పులేదు
- అసత్య కథనాలు రాయడం సరికాదు
- మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి



> ప్రజాభవన్ లో మంత్రుల భేటీపై కొందరు పిచ్చి రాతలు రాస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫైర్ అయ్యా రు. సీఎం రేవంత్ దేశంలో లేనందున మున్సిపల్ ఎన్నికలపై తనకు కొన్ని సూచనలు చేశారని తెలిపారు. మంత్రులు వారి సమస్యలు తెలియజేశారని ఆ విషయాలను ముఖ్యమంత్రికి వివరించానని చెప్పారు. మంత్రులు డిప్యూటీ సీఎంను కలవకపోతే రాసే వారితో చూపించే వారితో కలుస్తారా? అని ప్రశ్నించారు. తమ క్యాబినెట్ ఉమ్మడి కుటుంబంలా పనిచేస్తోందని, అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర భవిష్యత్తు తమ అందరి ఆలోచన లక్ష్యం అని స్పష్టం చేశారు.

**ఖమ్మం, జనవరి 28:** మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థుల ఎంపిక కేవలం ఒకరిద్దరి నిర్ణయంగా కాకుండా అత్యంత పారదర్శకంగా, సమిష్టిగా జరగాలని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మంలో మీడియాతో మాట్లాడిన భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ఆయా మున్సిపాలిటీల బాధ్యతలు చూస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు కలిసి చర్చించి ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఖరారు చేయాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ అత్యంత సీరియస్‌గా తీసుకుందని, పార్టీ నేతలంతా సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. అభ్యర్థుల ఎంపికలో అందరినీ కలుపుకుని పోవడం వల్ల పార్టీలో అంతర్గత విభేదాలు రాకుండా ఉంటాయని, ఇది ఎన్నికల్లో గెలుపు అవకాశాలను మరింత మెరుగుపరుస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు.

మిగతా 2 లో



# వికసిత్ భారత్ వైపు..

- పవర్ టెక్నాలజీ హబ్‌గా మారుతున్న భారత్
- 11 ఏళ్లలో ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి
- గ్రీన్ ఎనర్జీ రంగంలో పవర్ హౌస్‌గా భారత్
- పార్లమెంటు ఉభయ సభలో రాష్ట్రపతి ప్రసంగం

4



# బోధనలో నాణ్యత పెరగాలి

- ప్రతి విద్యాసంస్థలో మెరుగైన బోధన
- విద్యాశాఖపై ఉన్నతాధికారులతో సీఎస్ సమీక్ష

2



2

# రాష్ట్రంలో సమీకృత రిజిస్ట్రార్ కార్యాలయాలు

**పటాన్‌చెరులో మంత్రులశంకుస్థాపన**

సంగారెడ్డి జిల్లా పఠాన్‌చెరు మండలం కర్దనూరులో నూతనంగా నిర్మించనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణ పనులకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వివేక్ వెంకట స్వామి శంకుస్థాపన చేశారు.



# సరికొత్త ఆధార్ యాప్

సరళంగా, సురక్షితంగా ఉండేలా చర్యలు

.. వివరాలు 4లో



# వెండి.. 4 లక్షలు

పట్టపగ్గాలు లేని బంగారం, వెండి ధరలు

ఇన్వెస్టర్ల పెట్టుబడులతో ధరల ర్యాలీ

ప్రజలు బంగారం ధరలకే అల్లాడిపోతుంటే వెండి కూడా ఇలా పెరిగి వారికీ నిద్ర లేకుండా చేస్తున్నది. నేడు ఒక్కసారిగా రూ.13,000 పెరిగి తొలిసారి రూ. 4 లక్షల వరకు చేరుకుంది.

.. వివరాలు 4లో

# దానంకు బిగ్ షాక్

- ఫిరాయింపు కేసులో స్పీకర్‌నోటీసులు
- పిటిషన్ వేసిన ఎమ్మెల్యేకు కూడా..
- 30న ఉదయం స్పీకర్ కార్యాలయంలో హాజరు కావాలని ఆదేశం
- సుప్రీం ఆదేశాలతో అనర్హతపై స్పీకర్ విచారణ

2



**బీఆర్ఎస్‌కు రాజీనామా చేయలేదు**

స్పీకర్‌కు వివరించిన దానం



# ఉపాధి హామీ చట్టంపై కాంగ్రెస్ యుద్ధభేరి

కొత్త చట్టం వెనక్కి తీసుకునే వరకూ ఉద్యమం: మీనాక్షి నటరాజన్

3

# అట్టహాసంగా సారక్క ఆగమనం

- పూజారుల నృత్యాలు, పూనకాలతో దద్దరిల్లిన మేడారం



మేడారం గద్దెపైకి సారక్క చేరుకుంది. గిరిజన ఆచారాల సాక్షిగా, లక్షలాది భక్తుల కోలాహలం మధ్య సమ్మక్క కూతురు గద్దెను చేరింది. కన్నెపల్లి గ్రామం నుండి డప్పుల దరువులు, పూజారుల నృత్యాలు, భక్తుల పూనకాల మధ్య గద్దెలపై కొలువుదీరింది.



# ఫిబ్రవరి 3 నుంచి సీఎం ఎన్నికల ప్రచారం

**హైదరాబాద్,జనవరి 28:** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చేసింది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం కోసం ఫిబ్రవరి 3 నుంచి రాష్ట్రంలో పర్యటించనున్నారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆయన.. నెలాఖరుకు స్వదేశానికి తిరిగి వస్తారు. ఫిబ్రవరి 3న నల్గొండ జిల్లా మిర్యాల గూడ, 4న కరీంనగర్ జిల్లా జగిత్యాల, 5న రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, 6న భూపాలపల్లి, 7న మెదక్, 8న నిజామాబాద్‌లో సీఎం రేవంత్ పర్యటిస్తారు. కాగా, మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా తొలి రోజు 890 మంది అభ్యర్థుల నుంచి 902 నామినేషన్లు దాఖలయ్యాయి. వీరిలో 382 మంది కాంగ్రెస్ అభ్యర్థులు, 258 మంది బీఆర్ఎస్ అభ్యర్థులు, 169 మంది భాజపా అభ్యర్థులు ఉన్నారు.

# కేబుల్ ఛానెల్స్, చిన్న పత్రికలకు న్యాయం చేయాలి

**ఐఅండ్‌పీఆర్ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చిన టీయూడబ్ల్యూజే నేతలు**

**హైదరాబాద్, జనవరి 28:** జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు జారీ చేసే జీ.ఓ252లో ఇంకా పలు సవరణలు చేయాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (ఎఉ143) సంఘం నాయకులు ఐ అండ్ పీఆర్ కమిషనర్ సి. హెచ్.ప్రియాంకను కలిసి వినతిపత్రం సమర్పించారు. సచివాలయంలో సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో జరిగిన సమావేశంలో సూచించిన అంశాలను సవరించిన జీ.ఓ109లో చేర్చాలని వారు కోరారు. గతంలో జీఓ 239 ప్రకారం కేబుల్ ఛానెల్స్‌కు హైదరాబాద్ ఐ అండ్ పీఆర్ కేంద్రంలో 12 అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చారని, అవి కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కేబుల్ ఛానల్ ప్రసారాలు జరిగే ప్రతి జిల్లా కేంద్రంలో 4 అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధ్యతరహా, చిన్న పత్రికలకు నియోజకవర్గానికి ఒక అక్రెడిటేషన్ కార్డు ఇవ్వాలన్న నిబంధనను కొత్త జీ.ఓలో తొలగించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, దాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఫ్రీలాన్స్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డు జారీకి 15 ఏళ్ల అనుభవం నిబంధనను 10 ఏళ్లకు తగ్గించాలని కూడా వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, టీయూడబ్ల్యూజే కోశాధికారి పి.యోగానంద్, రాష్ట్ర సహాయ కార్యదర్శి యార నవీన్ కుమార్, హైదరాబాద్ నగర ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్, కోశాధికారి బాపు రావులు పాల్గొన్నారు.

# రోడ్డుపై స్కూల్ బస్ బోల్తా,



**చేవెళ్ల, జనవరి 28 :** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని మృగావాన్ని పార్కు వద్ద హైదరాబాద్– బీజాపూర్ రహదారిపై ఈ ఘటన చోటు చేసుకుంది. బండ్లగూడ జాగర్ లోని హైదరాబాద్ ఎక్సెలెన్స్ స్కూల్ కు చెందిన బస్సు విద్యార్థులతో హైదరాబాద్ నుంచి మొయినాబాద్ కు బయలుదేరింది . హైదరాబాద్– బీజాపూర్ రహదారిపై వెళ్తుండగా మృగావాన్ని పార్కు వద్ద ముందున్న వాహనాన్ని తప్పించే ప్రయత్నంలో బస్సు ప్రమాదానికి గురైంది ఈ ప్రమాదంలో పలువురు విద్యార్థులు గాయపడ్డారు వారిని ఆసుపత్రికి తరలించారు.

# నేడు మేడారంకు కేంద్ర గిరిజన శాఖ మంత్రి జుయల్ ఓరం

**రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి అడ్లూరి విజ్ఞప్తి మేరకు రాక**



**హైదరాబాద్, జనవరి 28:** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి గాంచిన సమ్మక్క సారలక్క జాతరకు గురువారం కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జుయల్ ఓరం గారు పాల్గొని పూజలు నిర్వహించనున్నారు. ఇటీవల హైదరాబాద్ లోని కన్హా శాంతి వనంలో జరిగిన గిరిజన గ్రామీణ వైద్య సహకారుల సదస్సులో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కేంద్ర మంత్రిని కలిసి సమ్మక్క సారలక్క జాతర ఆహ్వాన పత్రికను రాష్ట్ర ప్రభుత్వం తరపున అందించారు. అలాగే, ఈ జాతర ప్రత్యేకతను వివరించడంతో పాటు జాతర ప్రాశస్త్యతను చెప్పడంతో కేంద్ర మంత్రి తప్పకుండ జాతరలో పాల్గొంటానని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగానే కేంద్ర మంత్రి ఈ జాతరకు హాజరవుతున్నారు. హెలిప్యాడ్ ద్వారా ఉదయం మేడారం కు కేంద్ర మంత్రి చేరుకుంటారు. అక్కడ మంత్రి అడ్లూరి, కేంద్ర మంత్రిని ఆహ్వానం పలికి కేంద్ర మంత్రిని వెంటబెట్టుకొని సమ్మక్క సారలక్క దేవస్థానాన్ని చేరుకొని ప్రత్యేక పూజలు చేయనున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం

మొదటి పేజీ తరువాయి

ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ప్రజాదరణ ఉన్న, గెలిచే సామర్థ్యం కలిగిన అభ్యర్థులకే టికెట్లు కేటాయించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్మిన వారు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగల నాయకులపై దృష్టి సారించాలని అన్నారు. ఇప్పటికే అమలు చేస్తున్న 'ఆరు గ్యారెంటీలు'తో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి మద్దతు కూడగట్టే నాయకుల ఎంపిక కీలకమని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన నేపథ్యంలో అభ్యర్థుల ఖరారు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థులు మెజారిటీ స్థానాల్లో విజయం సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఫిబ్రవరి 13న వెలువడే ఫలితాల్లో పార్టీ జెండా ఎగిరేలా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ బాధ్యులు సమష్టిగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.



ప్రభుత్వ విజయాలను ఆయుధంగా మలచుకుని మున్సిపల్ ఎన్నికల్లో క్లీన్‌స్వీప్ చేయడమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులను ఆయన ఉత్సాహపరిచారు. నగరాల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తామని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో పొత్తుల అంశంపై పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ నిర్ణయం తీసుకుంటారని భట్టి విక్రమార్క చెప్పారు. తమ క్యాబినెట్ ఉమ్మడి కుటుంబంలా పనిచేస్తోందని, రాష్ట్ర భవిష్యత్తే తమ అందరి లక్ష్యమని స్పష్టం చేశారు. 'ప్యూర్, క్యూర్, రేర్' సమగ్ర విధానంతో తెలంగాణ అభివృద్ధి కోసం 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసినట్లు తెలిపారు. ప్రజాభవన్‌లో మంత్రుల భేటీపై వస్తున్న అసత్య కథనాలపై ఆయన స్పందిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో లేని సమయంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై మంత్రులు తనను కలవడంలో తప్పేమీ లేదన్నారు. మంత్రులు తెలియజేసిన సమస్యలను ముఖ్యమంత్రికి వివరించినట్లు చెప్పారు. డిప్యూటీ సీఎంను మంత్రులు కలవకపోతే ఇంకెవరిని కలుస్తారని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సమిష్టిగా పనిచేస్తోందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# దానం నాగేందర్‌కు బిగ్ షాక్

**ఫిరాయింపు కేసులో స్పీకర్ నోటీసులు**

**పిటిషన్ వేసిన ఎమ్మెల్యేకు కూడా..**

**హైదరాబాద్,జనవరి28:** తెలంగాణ రాజకీయాల్లో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల అంశంపై సుప్రీంకోర్టు సీరియస్ కావడంతో.. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వేగం పెంచారు. ఇందుకు సంబంధించి తాజాగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. ప్రస్తుతం ఈ విషయం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ నెల 30వ తేదీన ఉదయం స్పీకర్ కార్యాలయంలో హాజరు కావాలని దానం నాగేందర్‌ను ఆదేశించారు. అదేవిధంగా ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి కూడా నోటీసులు అందాయి. ఇందులో భాగంగా ఉదయం 10:30 గంటలకు బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరగనుండగా.. మధ్యాహ్నం 12:00 గంటలకు బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరగనుంది. ఎమ్మెల్యేల అనర్హత అంశంలో జాప్యం జరుగుతోందని భావించిన సుప్రీంకోర్టు ఈ నెల 19న స్పీకర్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. చర్యలు తీసుకోకపోతే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించిన నేపథ్యంలో, స్పీకర్ పెండింగ్‌లో ఉన్న ముగ్గురు ఎమ్మెల్యేలుదానం నాగేందర్, కడియం శ్రీహరి, డాక్టర్ సంజయ్ అంశాన్ని పరిశీలిస్తున్నారు. ఇప్పటికే అరికపూడి గాంధీ సహా మరో ఏడుగురికి 'క్లీన్ చిట్' లభించిన సంగతి తెలిసిందే. అయితే మిగిలిన ఎమ్మెల్యేలతో పోలిస్తే దానం నాగేందర్ కేసు భిన్నమైనది. ఆయన బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బి–ఫామ్‌పై ఎంపీగా పోటీ చేశారు. ఇది స్పష్టమైన ఫిరాయింపు కిందకు వస్తుందని.. అందుకే ఆయనపై అనర్హత వేటు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సమాచారం. ఒకవేళ స్పీకర్ అనర్హత వేటు వేస్తే, దానం తన ఎమ్మెల్యే పదవిని కోల్పోతారు. మరోవైపు స్పీకర్ నిర్ణయం తీసుకోకముందే.. దానం నాగేందర్ తన పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికలకు వెళ్తారనే ప్రచారం కూడా గట్టిగా సాగుతోంది. మొత్తానికి 30వ తేదీన జరిగే విచారణ తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులకు దారితీసేలా కనిపిస్తోంది.

## బీఆర్ఎస్‌కు రాజీనామా చేయలేదు

**హైదరాబాద్, జనవరి 28 :** తెలంగాణలో బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యే వ్యవహారంలో కొత్త పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై, ఆయన స్పీకర్ కు వినతిపత్రం అందజేశారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారన్న ఆరోపణలను దానం నాగేందర్ ఘాటుగా ఖండిస్తూ, ఆ పిటిషన్‌ను కొట్టి వేయాలని స్పీకర్‌ను కోరారు. అఫిడవిట్‌లో దానం నాగేందర్ తాను బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయలేదని, అలాగే పార్టీ తనను సస్పెండ్ చేసినట్లు సమాచారమూ అధికారికంగా తనకు అందలేదని స్పష్టం చేశారు. మార్చి 2024లో జరిగిన కాంగ్రెస్ సమావేశానికి హాజరైన విషయాన్ని అంగీకరించినప్పటికీ, అది పూర్తిగా వ్యక్తిగత హోదాలో జరిగినదేనని చెప్పారు. ఒక పార్టీ సమావేశానికి వ్యక్తిగతంగా హాజరవడమే ఫిరాయింపుగా పరిగణించడాన్ని ఆయన తప్పుబట్టారు. మీడియా కథనాల ఆధారంగా తాను పార్టీ మారినట్లు బీఆర్ఎస్ భావించడం అనుచి˜మని, ఆ నిర్ధారణకు చట్టపరమైన ఆధారాలు లేవని చెప్పారు. అనర్హత పిటిషన్ రాజకీయ ప్రయోజనాల కోసం దాఖలు చేయబడిందని వాదించిన దానం నాగేందర్, పిటిషన్‌లో బలం లేదని, అందువల్ల దానిని కొట్టి వేయాలని స్పీకర్ కోర్టును కోరుతూ తన అఫిడవిట్‌ను ముగించారు.

# బోధనలో నాణ్యత పెరగాలి

**విద్యాశాఖపై ఉన్నతాధికారులతో సీఎస్ సమీక్ష**

హైదరాబాద్, జనవరి 28: ప్రభుత్వ పాఠశాలలు, విద్యా సంస్థలలో బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాల స్థాయి వరకు ప్రతి విద్యా సంస్థలోను మెరుగైన బోధన సాగాలని, విద్యా బోధనలలో నాణ్యత ప్రమాణాలు పెంచే దిశగా కార్యాచరణ రూపొందించుకోవాలని సీఎస్ ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విద్యాశాఖపై సంబంధిత ఉన్నతాధికారులతో బుధవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాఠశాల విద్య, ఉన్నత విద్య, డిజిటల్ విద్య, ఇంటర్మీడియట్, డిగ్రీ కాలేజీల్లో పనితీరు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం, తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఉన్నత విద్యా సంస్థలు, కళాశాలలో, విశ్వవిద్యాలయాలలో బోధన చేసి రిటైర్డ్ అయిన మంచి అనుభవం కలిగిన ప్రొఫెసర్స్, లెక్చరర్స్, టీచర్స్‌తో



విద్యార్థులకు తరుచుగా ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు బోధన చేయిస్తే విద్యార్థులలో సృజనాత్మకత, మోటీవేషన్, మంచి ఆలోచనలు పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. తద్వారా విద్యార్థుల భవిష్యత్ కు సంబంధించి ప్రణాళికలు ఏర్పరచుకొనే అవకాశం ఉంటుందని అన్నారు. అదే విధంగా కేజీబివి, వివిధ సంక్షేమ వసతి గృహాలలో ఒక వసతి గృహాన్ని ఎంపిక చేసుకొని అందులో సోలార్ మోడల్ తరహా కిచెన్, స్టోరేజ్ రూమ్స్, మౌలిక వసతులు, త్రాగునీరు, టాయిలెట్స్, విద్యుత్, ఇంటర్నెట్ అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసి దానిని ఒక మోడల్ హాస్టల్ గా రూపొందించాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. దానిని ఆదర్శంగా తీసుకోని భవిష్యత్‌లో మిగితా వసతి గృహాలలో కూడా ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. కళాశాలల స్థాయిలో కెరీర్ గైడెన్స్ తరగతులు నిర్వహించాలని, ః.ఇట కోర్స్ పూర్తి చేసిన విద్యార్థులతో ఇంటర్న్‌షిప్ కార్యక్రమం క్రింద ప్రభుత్వ పాఠశాలలో బోధన చేయించాలని, విద్యార్థులలో ఆసక్తి, నైపుణ్యాలు పెంచే విధంగా అనుభవం కలిగిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, మార్గదర్శకులతో తరగతులు నిర్వహిస్తే విద్యార్థులకు మంచి ప్రయోజనం కలుగుతుందని అన్నారు. సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య, ఐటి ప్రత్యేక కార్యదర్శి భవేష్ మిశ్రా, పాఠశాల విద్యా సంచాలకులు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సమీకృత రిజిస్ట్రార్ కార్యాలయాలు

**పటాన్‌చెరులో మంత్రుల శంకుస్థాపన**

**సంగారెడ్డి, జనవరి 28:** సంగారెడ్డి జిల్లా పఠాన్‌చెరు మండలం కర్దనూరులో నూతనంగా నిర్మించనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణ పనులకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. భూమి సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ధరణి వ్యవస్థను మార్చి.. భూ భారతి వ్యవస్థను తీసుకొచ్చామని.. సామాన్య ప్రజలకు ఒక చుట్టం లాంటిదిగా భూ భారతిని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ విభాగంలో కోట్లాది రూపాయలు ఫీజులు చెల్లించే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని వివరించారు. అంతేకాకుండా ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. పటాన్‌చెరు ప్రాంతంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కోసం 3 ఎకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వానికి అదనపు భారం పడకుండా సీఎస్ఆర్ ఫండ్ ద్వారా ఈ నిర్మాణాన్ని చేపట్టినట్లు చెప్పారు. నిర్మాణ పనులను రాజ్ పుష్ప సంస్థకు అప్పగించినట్లు వివరించారు. రాబోయే 6 నెలల్లో 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో అన్ని సౌకర్యాలతో ఈ భవనాన్ని నిర్మించనున్నట్లు మంత్రి



తెలిపారు. పెద్దపల్లిలో రాజ్‌పుష్ప సంస్థ.. భవన నిర్మాణాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ భవనాల మెయింటెనెన్స్‌ను ఐదేళ్ల పాటు సంబంధిత సంస్థలకే అప్పగించినట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 ఏజెన్సీలను ఎంపిక చేసి ఈ ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్తున్నట్లు వెల్లడించారు. ఇక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ÷వ్ స్టార్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. మ్యారేజ్ హాల్స్, చంటి పిల్లల కోసం ప్రత్యేక సౌకర్యాలు ఉండనున్నాయని చెప్పారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలు లేకుండా భూధార్ వ్యవస్థను తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. ఒకే ఎ÷–లాట్‌ఫాం ద్వారా భూమి సరిహద్దులు, వివరాలు అందుబాటులో ఉండనున్నాయని అన్నారు. నిషేధిత భూముల విషయంలో అనేక వివాదాలు ఉన్నాయని, ఈ సమస్యల పరిష్కారానికి రెండు నెలల్లో కొత్త యాప్‌ను తీసుకువస్తున్నట్లు తెలిపారు. భూధార్ కార్డు.. భూమి సంబంధిత అన్ని సమస్యలకు సంపూర్ణ పరిష్కారం అని, దీని ద్వారా భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఉండవని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు నిర్మలా జగ్గారెడ్డి, ఫహీంలు పాల్గొన్నారు.



సంపాదకీయం

# బహుళ ప్రయోజనాల ఒప్పందం!

ట్రంప్ టారిఫ్‌లతో ప్రపంచం అల్లకల్లోలం అవుతున్నది. అంతేగాకుండా సామ్రాజ్య విస్తరణ కాంక్ష పెరుగుతోంది. సొంతదేశం అమెరికాలోనే ట్రంప్ పట్ల తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఓ వైపు టారిఫ్‌లు మరోవైపు వీసాల కట్టడితో భారత్ లక్ష్యంగా ట్రంప్ పరోక్ష యుద్ధం మొదలు పెట్టాడు. ఒకవైపు ట్రంప్ టారిఫ్‌ల దూకుడు, మరోవైపు చైనా ఆధిపత్యం, కీలక ఉత్పత్తుల సరఫరాలపై నియంత్రణలతో ప్రపంచ వాణిజ్యంలో అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. ఈయూ-భారత్ ఒప్పందంతో అటు అమెరికా దూకుడుకు అడ్డుకట్ట వేయడం, ఇటు చైనా ఆధిపత్యానికి చెక్ పెట్టడం సాధ్యమవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య వాణిజ్య ఒప్పందంపై 2007లో చర్చలు మొదలయ్యాయి. వివిధ కారణాలతో మధ్యలో నిలిచిపోయాయి. అంటే గత యూపిఎ హయాంలోనే ఈ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని చెప్పుకోవాలి. తిరిగి 2022లో చర్చలు ప్రారంభమయ్యాయి. మొత్తంగా రెండు దశాబ్దాల అనంతరం ఒప్పందం కుదిరింది. గ్రీన్‌లాండ్ అంశంలో ట్రంప్ వ్యవహారశైలి, అమెరికా లేకుంటే యూర్‌పను ఎవరూ పట్టించుకోబోరన్న వ్యాఖ్యలు, టారిఫ్ విధిస్తానంటూ బెదిరించడం తో.. ఆగ్రహంతో ఉన్న ఈయూ భారత్‌తో ఒప్పందంపై చర్చలను వేగవంతం చేసింది. ఈక్రమంలో భారత్ ఆచితూచి మసలు కుంటోంది. ప్రపంచ దేశాలతో సయోధ్యకు యత్నిస్తోంది. కొందు చెప్పినట్లుగా అమెరికాను ఎదరించడం ఇప్పుడున్న పరిస్థితుల్లో సాధ్యం కాదు. ఎందుకంటే మన వాణిజ్యానికి తోడు, మన దేశీయులు లక్షల్లో అక్కడ ఉన్నారు. వారి ప్రయోజనాలు కూడా ముఖ్యం. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు మోడీని విమర్శించడమే లక్ష్యంగా మన విదేశాంగ విధానంపై దుమ్మె పోస్తున్నారు. కానీ ఇది సరైన విషయం కాదు. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఎడారిలో ఒయాసిస్సు లాంటిది. వాణిజ్యం కోసం అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడం, ఇతర మార్కెట్లను అందిపుచ్చు కోవడం దిశగా భారత్ ముందడుగు వేస్తున్న క్రమంలో కొత్త వాణిజ్య ఒప్పందం ఓ పెద్ద ముందడుగా భావించాలి. యూరప్ దేశాలకు ఎగుమతి చేసే చాలా రకాల ఉత్పత్తులపై సుంకాలు పూర్తిగా తొలగి పోనున్నాయి. దీనితో భారత వ్యాపారులు, ఎగుమతిదారులకు దీర్ఘకాలిక ప్రయోజనం కలగనుంది. యూరప్ దేశాల నుంచి భారత్‌కు దిగుమతి అయ్యే కార్లు, వైన్స్, అత్యవసర ఔషధాలు వంటి వాటి ధరలు కూడా తగ్గనున్నాయి. యూరోపియన్ యూనియన్, భారత్ మధ్య భారీ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. దీన్ని 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్' గా అభివర్ణించవచ్చు. ఇటు భారత్‌లోని 140 కోట్ల మంది, ఈయూలోని కోట్లాది మంది ప్రజలకు అద్భుతమైన అవకాశాలు లభిస్తాయి. భారత్, ఈయూ ఉమ్మడి జీడీపీ ప్రపంచ జీడీపీలో 25శాతం. ఇది ప్రపంచ వాణిజ్యంలో మూడో వంతుతో సమానం అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. యూరోపియన్ యూనియన్‌లో భాగమైన 27 దేశాల్లో ఈ ఒప్పందంపై చట్టాలు చేసిన త ర్వాత పూర్తిస్థాయిలో అమల్లోకి రానుంది. ఇందుకోసం ఆరు నెలల నుంచి ఏడాది సమయం పట్టవచ్చని అంచనా వేస్తున్నారు. కాగా, భారత్-ఈయూ సదస్సులో భాగంగా యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియా కోస్టాలతో ప్రధాని మోదీ భేటీ అయి.. వాణిజ్యంతోపాటు ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత పరిణామాలపై చర్చించారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం తోపాటు మొత్తం 13 అంశాలపై ఒప్పందాలు కుదుర్చుకున్నారు. వచ్చే ఐదేళ్లకు సంబంధించిన ఉమ్మడి వ్యూహాత్మక ఎజెండాను ఆమోదించారు. నిజానికి ఇదో పెద్ద ముందడుగుగా భావించాలి. భారత్ వేస్తున్న అడుగులను ట్రంప్ కూడా గమనిస్తున్నారు. బెదరింపు ధోరణులతో భారత్‌ను కట్టడి చేయడం సాధ్యంకాదని ఈ ఒప్పందంతో అర్థం కానుంది. ముఖ్యంగా భారత్ వస్తువులకు మార్కెట్ అవసరం. అది ఇప్పుడు కొంత తీరనుంది. 2030 నాటికి భారత్, ఈయూ మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ కనెక్టివిటీ బలోపేతం చేసేందుకు.. ఉమ్మడి సమగ్ర, వ్యూహాత్మక ఎజెండాను అనుసరించాలని నిర్ణయించారు. ఇది యూరప్ దేశాల్లో భారత యువత ఉద్యోగాలు, విద్య, పరిశోధన రంగాల్లో మంచి అవకాశాలు పొందేందుకు కూడా తోడ్పడనుందని విశ్లేషణలు వస్తున్నాయి. శాస్త్ర సాంకేతిక భాగస్వామ్య ఒప్పందం పొడిగింపు, గ్రీన్ హైడ్రోజన్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు, రహస్య సమాచారం పరస్పర మార్పిడి ఒప్పందంపై చర్చలు చేపట్టడంపైనా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా కార్ల దిగుమతిపై భారత్ యూరోపియన్ యూనియన్‌పై ఆధారపడుతోంది. యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై ప్రస్తుతం 125శాతం వరకు సుంకాలు ఉన్నాయి. తాజా ఒప్పందం ప్రకారం కార్లపై సుంకాలు 40శాతానికి తగ్గుతాయి. తర్వాత దశలవారీగా 10శాతానికి తగ్గిస్తారు. దీనితో యూర్‌పకు చెందిన బీఎండబ్ల్యూ, ఆడి, మెర్సిడెజ్, లాంబోర్గిని, పోర్షే వంటి కార్ల ధరలు భారీగా తగ్గుతాయి. మరోవైపు భారత్ నుంచి యూరప్ దేశాలకు ఎగుమతి చేసే కార్లపైనా అక్కడి సుంకాలను 10శాతానికి తగ్గిస్తారు. ఇది భారత కంపెనీలకు ప్రయోజనం కలిగిస్తుంది. ఇలా పరస్పరం సుంకాల మినహాయింపు వల్ల మన ఉత్పత్తుకు కూడా ఎగుమతి మార్కెట్ లభిస్తుంది. ఇకపోతే యూరప్ దేశాల నుంచి భారత్‌కు వచ్చే వైన్, విస్కీ, వోడ్కా, బీర్ వంటివాటిపై 150శాతం వరకు దిగుమతి సుంకాలు ఉన్నాయి. క్యాన్సర్ ఔషధాలు, బరువు తగ్గించే మందులు సహా కీలక ఫార్మా ఉత్పత్తుల ధరలు 11 శాతం వరకు, వైద్య పరికరాలు ధరలు 25శాతం వరకు తగ్గుతాయి. మందుల తయారీకి వాడే ముడి పదార్థాల ధరలు తగ్గడం వల్ల దేశంలో ఫార్మా కంపెనీలకు ప్రయోజనం కలగనుంది. విమానాలు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై భారత సుంకాలు తగ్గుతాయి. దీనితో యూరప్ నుంచి వచ్చే సంబంధిత ఉత్పత్తుల ధరలు తగ్గుతాయి. ఇక భారత్ నుంచి యూరప్ దేశాలకు వస్త్రాలు, తోలు ఉత్పత్తులు, ఆభరణాల ఎగుమతులు గణనీయంగా పెరుగుతాయి. బిస్కట్లు, పాస్తా, చాకోలెట్లు, పండ్ల రసాలు వంటి ప్రాసెస్డ్ ఉత్పత్తులు, ఆలివ్ ఆయిల్, ఇతర నూనెలపై సుంకాలు ఎత్తివేయడం వల్ల ధరలు తగ్గే అవకాశం ఉంటుంది. నిజానికి ఇదో పెద్ద విజయంగా, కీలక పరిణామంగా చూడాలి. ప్రపంచంతో పోటీపడి మన ఉత్పత్తులను అమ్ముకోవడానికి అవకాశం ఏర్పడింది. అమెరికా విధిస్తున్న టారిఫ్‌ల బెడద నుంచి ఉపశమనానికి ఈ ఒప్పందం కీలకం కానుందనడంలో సందేహం లేదు.

# వికసిత్ భారత్ వైపు దేశం పయనిస్తోంది

- పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్లు
- జల్ జీవన్ మిషన్‌తో గ్రామాలకు తాగునీరు
- వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవ
- ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యం
- వరిధాన్యం ఉత్పత్తిలో ప్రపంచంలో నెం.1
- అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజ
- 11 ఏళ్లలో ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి
- జీఎస్టీ తగ్గింపుతో పెరిగిన కొనుగోలు శక్తి
- పవర్ టెక్నాలజీ హబ్‌గా మారుతున్న భారత్
- గ్రీన్ ఎనర్జీ రంగంలో పవర్ హౌస్‌గా భారత్
- పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం



**న్యూఢిల్లీ, జనవరి 28:** దేశం వికసిత్ భారత్ వైపు పయనిస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు. పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్లు కట్టించామని, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. 'పదేళ్లలో 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. సామాజిక న్యాయం ప్రాతిపదికన కేంద్రం పనిచేస్తోందన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి రోజైన బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయసభల్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ.. వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు విస్తరించాం. ప్రతి పౌరుడికి జీవిత బీమా కల్పించడం ప్రభుత్వ లక్ష్యం. ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యసేవలందిస్తున్నాం. వరి ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ నెం1 స్థానంలో నిలిచింది. అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజలో ఉందని రాష్ట్రపతి వెల్లడించారు. దేశంలో స్పేస్ టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయని రాష్ట్రపతి అన్నారు. భవిష్యత్‌లో అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని, జమ్మూకశ్మీర్‌లో అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించామని గుర్తు చేశారు. గత 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందిందని రాష్ట్రపతి చెప్పారు. అవినీతి కట్టడితో ప్రభుత్వ ప్రజాధనాన్ని సద్వినియోగం చేస్తోంది. జిఎస్‌టి స్లాబ్‌ల తగ్గింపుతో దేశ ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. యూరోపియన్ యూనియన్‌తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకున్నాం. రూ.12లక్షల వార్షిక ఆదాయం వరకు ఆదాయపు పన్ను లేకుండా చేశాం. స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల్లోనూ భారత్ దూసుకెళ్తోంది. భారత్ పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతోంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్‌ను పవర్ హౌస్‌గా తయారు చేస్తున్నాం. భవిష్యత్‌లో 100 గిగావాట్ల న్యూక్లియర్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి చర్యలు. వికసిత్ భారత్‌లో రైతుకు అధిక ప్రాధాన్యత ఉంటుందని రాష్ట్రపతి స్పష్టం చేశారు. గ్రామీణ ఉపాధి కల్పన కోసం జీ రామ్ జీ చట్టం తీసుకొచ్చాం. దేశాభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర కల్పించాం. ఆపరేషన్ సిందూర్.. మన సైనికుల సత్తా చాటింది. భారత్‌పై దాడిచేస్తే ఏం జరుగుతుందో ప్రపంచం చూసింది. రక్షణరంగ ఉత్పత్తుల ఎగుమతి రికార్డు స్థాయిలో పెరిగింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ డిఫెన్స్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. నానో చిప్‌ల తయారీపైనా భారత్ దృష్టి సారించింది. మైక్రో చిప్‌ల తయారీలో స్వయంసమృద్ధి సాధించాలి. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో 15లక్షల ఉద్యోగాలు సృష్టించగలిగాం. ముద్ర యోజన ద్వారా చిరువ్యాపారులకు భారీగా రుణాలు అందించాం. వంటి ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాల్ని రాష్ట్రపతి తన ప్రసంగంలో వెల్లడించారు. పీఎం విశ్వకర్మ యోజనతో 20లక్షల మందికి శిక్షణ ఇస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. ఎన్డీఏ పదేళ్ల పాలనలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కల్పించినట్లు తెలిపారు. 100 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు అందించామని.. ఆయుష్మాన్ భారత్ ద్వారా కోట్ల మందికి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. వికసిత్ భారత్‌లో రైతులకు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చామన్నారు. వ్యవసాయ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ సాధన కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్రపతి పేర్కొన్నారు. భవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని దేశం సంస్కరణల పథంలో దూసుకెళ్తోందన్నారు. పీఎల్ఐ పథకం కింద పారిశ్రామికోత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో గణనీయమైన ప్రగతి సాధించామన్నారు. సముద్ర వ్యాపారాన్ని మరింత పెంచేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు వెల్లడించారు. అంతకుముందు పార్లమెంట్‌కు చేరిన రాష్ట్రపతికి స్పీకర్ ఓం బిర్లా, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని మోడీ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమెను సాదరంగా పార్లమెంట్ భవనంలోకి తోడ్కొని వెళ్లారు.

# కిలో వెండి ధర రూ. 4,00,000

**పట్టపగ్గాలు లేని బంగారం, వెండి ధరలు**

**రూ.3,220 మేర పెరిగిన బంగారం**

**పదివేలు పెగిని 4లక్షలకు చేరిన వెండి**

**ఇన్వెస్టర్ల పెట్టుబడులతో ధరల ర్యాలీ**




**ముంబై, జనవరి 28:** దేశీయ మార్కెట్‌లో పసిడి, వెండి ధరలు పట్టపగ్గాల్లేకుండా పరుగులు తీస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, ఇన్వెస్టర్ల భారీ పెట్టుబడుల కారణంగా ధరలు సరికొత్త గరిష్టాలను తాకుతున్నాయి. తాజాగా పది గ్రాముల బంగారం ధర రూ. 3,220 మేర పెరగగా, వెండి ఏకంగా కిలోకు రూ. 10,000 ఎగబాకి ఇన్వెస్టర్లను విస్మయానికి గురిచేస్తోంది. తాజా పెరుగుదలతో హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 1,65,170కి చేరింది. 22 క్యారెట్ల బంగారం ధర రూ. 2,950 పెరిగి రూ. 1,51,400 వద్ద కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇవే ధోరణులు కనిపిస్తున్నాయి. సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు ఇన్వెస్టర్లు మొగ్గు చూపడం వల్ల ఈ స్థాయి ర్యాలీ కనిపిస్తోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్‌లో బంగారం కంటే వెండి ధరలే హాట్ టాపిక్‌గా మారాయి. 2025 జనవరిలో 30 డాలర్లున్న ఔన్సు వెండి ధర, కేవలం ఏడాది కాలంలోనే 270 శాతం పెరిగి 115 డాలర్లు దాటడం గమనార్హం. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ. 4,00,000 మార్కును తాకింది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ. 3.8 లక్షలుగా నమోదైంది. సెమీకండక్టర్లు, సోలార్ ప్యానెళ్లు, ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల తయారీలో వెండి వినియోగం పెరగడం, 'సిల్వర్ ఇన్‌స్టిట్యూట్' నివేదిక ప్రకారం.. పారిశ్రామిక డిమాండ్ 4 శాతం తగ్గినా, వెండి ఈటీఎఫ్ ల మార్కెట్ డిమాండ్ 225 శాతం పెరిగింది. ధరలు ఇంకా పెరుగుతాయనే భయంతో ఇన్వెస్టర్లు అత్యుత్సాహంతో పెట్టుబడులు పెట్టడం వల్ల మార్కెట్‌లో ఒక 'బబుల్‌క్రియేట్' అయ్యిందని ' విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుత ధరల ర్యాలీని ఆర్థిక నిపుణులు 'అనవసరపు రద్దీ'గా అభివర్ణిస్తున్నారు. వెండికి గతంలో ధరలు పడిపోయినప్పుడు 80-90 శాతం విలువను కోల్పోయిన చరిత్ర ఉందని గుర్తు చేస్తున్నారు. షార్ట్-సెల్లర్లు తమ నష్టాలను పూడ్చుకోవడానికి చేసే ప్రయత్నాలు కూడా ధరలను పైకి నెడుతున్నాయని, ఈ దశలో కొత్తగా పెట్టుబడులు పెట్టేవారు ఆచితూచి వ్యవహరించాలని హెచ్చరిస్తున్నారు. మార్కెట్ ఒడిదుడుకులను గమనిస్తూ, తమ రిస్క్ సామర్థ్యం మేరకే నిర్ణయాలు తీసుకోవాలని సూచిస్తున్నారు.




# సరికొత్త ఆధార్ యాప్ లాంచ్

**సరళంగా, సురక్షితంగా ఉండేలా చర్యలు**

**న్యూఢిల్లీ, జనవరి 28:** కేంద్ర ప్రభుత్వం సరికొత్త ఆధార్ యాప్‌ను లాంచ్ చేసింది. దేశ డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే లక్ష్యంతో దీనిని తీసుకొచ్చింది. ఈ కొత్త యాప్‌తో ఆధార్ సర్వీసులు మరింత సరళంగా, సురక్షితంగా, యూజర్ ఫ్రెండ్లీగా మారనున్నాయి. బుధవారం దిల్లీలో డాక్టర్.అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ యాప్‌ను జాతికి అంకితం చేశారు. 2009లో ఇదే రోజున అంటే జనవరి 28న ఆధార్‌ను లాంచ్ చేశారు. ఈ యాప్ ద్వారా వెంటనే ఆధార్ వెరిఫికేషన్ చేసుకోవచ్చు. చిరునామా, మె-ంబైల్‌నంబర్‌ను అప్‌డేట్ చేసుకునే సౌలభ్యం ఉంది. ఆధార్ కాంటాక్ట్ కార్డ్ ద్వారా అత్యంత గోప్యంగా కాంటాక్ట్ వివరాలను పంచుకోవచ్చు. ఎవరికైనా షేర్ చేసినప్పుడు మొత్తం వివరాలు కాకుండా అవసరమైనవి మాత్రమే కనిపించేలా ఏర్పాటు చేసుకోవచ్చు. ఎలాంటి సంక్లిష్టత లేకుండా యూజర్లకు అందుబాటులోకి సేవలు ఈ యాప్ ద్వారా ఐదుగురి వరకు ప్రొ÷ల్ వివరాలు క్రియేట్ చేసుకోవచ్చు.

# మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాదం

**విమాన ప్రమాదంతో డిప్యూటీ సీఎం అజిత్ పవార్ దుర్మరణం**

**పవార్‌తో పాటు ఇద్దరు సహాయకులు, ఇద్దరు పైలెట్లు మృతి**



**ముంబై, జనవరి 28:** మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాద ఘటన చోటు చేసుకుంది. ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ అనంతరావు పవార్ బుధవారం బారామతి దగ్గర చార్టర్డ్ విమానం కూలిపోవడంతో దుర్మరణం చెందారు. ఈ ఘటనలో ఆయనతోపాటు విమానంలో ఉన్న మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. ముంబై నుంచి బారామతి వెళ్తున్న ఈ ప్రైవేట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉదయం 8:45 గంటల సమయంలో క్రాష్ అయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. అజిత్ పవార్ వయసు 66 సంవత్సరాలు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తోన్న విమానం బారామతిలో ల్యాండ్ అయ్యే సమయంలో కుప్పకూలినట్టు తెలుస్తోంది. కూలిన వెంటనే విమానం నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో విమానం రెండు ముక్కలైంది. అందులోని వారంత కాలి బూడిదయ్యారు. అజిత్ పవార్.. బారామతిలో బహిరంగ సభకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు సమాచారం. ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కూలిపోయి అగ్నికి ఆహుతైన విమానంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తోపాటు, మరో ఇద్దరు సిబ్బంది ఒక పీఎస్‌ఓ, ఒక సహాయకుడు మరో ఇద్దరు పైలట్, కో-పైలట్ మొత్తం ఐదుగురు ఉన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, విమానంలో ఉన్న ఏ ఒక్కరూ ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడలేదని డీజీసీఏ అధికారికంగా ప్రకటించింది. అజిత్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అజిత్ పవార్ వర్గం అధ్యక్షులు. మహారాష్ట్రలో అత్యధిక కాలం ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడు. 2024 డిసెంబరు 5 నుంచి దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా ఉన్న మహాయుతి ప్రభుత్వంలో ఏక్‌నాథ్ షిండేతో కలిసి డిప్యూటీ సీఎంగా పనిచేస్తున్నారు. ప్రమాదం వార్త తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి రక్షణ సిబ్బంది, పోలీసులు, ఫైర్ సర్వీస్ బృందాలు చేరుకున్నాయి. డిప్యూటీ సీఎం విమాన ప్రమాదంలో చనిపోయారన్న వార్త తెలిసి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, మరో ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఇతర నాయకులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రభుత్వం, ప్రతిపక్షాలు ఈ దుర్ఘటనపై తీవ్ర ఆవేదన, దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. ప్రజలు పెద్ద ఎత్తున ఘటనాస్థలానికి చేరుకున్నారు. బారామతి నియోజకవర్గం నుంచి బలమైన బేస్ ఉన్న అజిత్ పవార్.. శరద్ పవార్ అన్నయ్య కుమారుడు. రాజకీయంగా చాలా శక్తిమంతమైన వ్యక్తిగా ఎదిగారు. ఆయన మరణంతో మహారాష్ట్ర రాజకీయాల్లో భారీ లోటు ఏర్పడిందని పలువురు రాజకీయ ప్రముఖులు చెబుతున్నారు. పవార్ మృతితో మహాయుతి కూటమి, బారామతి ప్రాంతీయ రాజకీయాలపై తీవ్ర ప్రభావం పడనుంది.

**విమాన ప్రమాదంపై రాజకీయాలు తగవు**

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మరణంపై రాజకీయాలు తగవని ఎన్సీపీ అధినేత శరద్ పవార్ స్పందించారు. విమాన దుర్ఘటన పూర్తిగా ప్రమాదమేనని.. దీన్ని రాజకీయం చేయొద్దని అన్నారు. విమాన ప్రమాదంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అనుమానాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో తొలిసారి మీడియా ముందుకు వచ్చిన శరద్ పవార్.. అజిత్ మరణం తీవ్ర దుఃఖాన్ని మిగిల్చిందన్నారు. అజిత్ పవార్ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఓ సమర్థుడైన నాయకుడిని రాష్ట్రం కోల్పోయింది. జరిగిన నష్టాన్ని పూడ్చలేం.. కానీ, ప్రతిదీ మన చేతుల్లో లేదు. దయచేసి ఈ విషాదాన్ని రాజకీయం చేయొద్దని శరద్ పవార్ విజ్ఞప్తి చేశారు.



## సంపాదకీయం

# మేడారం.. ఓ మహా జనజాతర!

తెలంగాణలో జాతరలకు ప్రత్యేక స్థానం ఉంది. చిన్నాచితకా జాతర్లను ప్రతీ గ్రామంలోనూ..ఆయా ప్రాంతాల్లోనూ చూస్తుంటాం. జాతరలో అనేక రకాల దేవతలను స్మరించుకుంటుంటారు. ఒక్కో జాతర ఒక్కో లక్ష్యంగా సాగుతుంది. స్థానిక దేవతులకు మొక్కులు చెల్లించుకునే జాతరలు ఈ ప్రాంతంలో కోకొల్లు. కొమురవెల్లి, కొత్తకొండ.. కొండపోచమ్మ...ఇలా అనేక జాతరలు ప్రసిద్ధి చెందాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూడా అనేక జాతరలు సాగుతుంటాయి. అయితే ఇవన్నీ ఒక ఎత్తయితే..మేడారం జాతర మరో ఎత్తు. కేవలం గిరిజన సంప్రదాయాలకే పరిమితమైన ఈ జాతర ఇప్పుడు సర్వజనావళి ఆమోదంగా మారింది. ఇక్కడి సమ్మక్క-సారలమ్మకు మొక్కులు చెల్లించుకోవడం కోసం గిరిజనేతులరే ఎక్కువగా వస్తున్నారు. గద్దెలను దర్శించుకోవడం, బంగారం సమర్పించుకోవడం..మొక్కులు చెల్లించుకోవడం వంటివన్నీ గిరిజన సంప్రదాయంలో సాగినా...అందరినీ ఆకట్టుకునే, ఆకర్శించే జారతగా మేడారం మారింది. అలాగే జాతర నాలుగు రోజులు కోట్ల రూపాయల వ్యాపారం కూడా సాగుతుంది. సామాన్య వ్యాపారులకు ఇక్కడ బతుకు సాగుతుంది. మొత్తంగా మేడారం... జనజాతరకు రంగం సిద్దం అయ్యింది. రెండేళ్ల కోమారు జరిగే జాతర కోసం ప్రజలు కళ్లల్లో వత్తులు వేసుకుని చూస్తుంటారు. అమ్మవార్లను దర్శించుకోవడం ఆయనవాయితీగా పెట్టుకున్నవారికి మేడారం జాతర ఓ మహాపండగ. కుటుంబాలతో కలసి అమ్మవారి గద్దెలను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకోవడం..తృప్తిగా ఇంటికి రావడంతో మనసు పులకించి పోతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఓ మారుమూల గ్రామం మేడారం ఇవాళ ప్రపంచ వ్యాప్తంగా తలెత్తుకుని చూసేలా సిద్దం అయ్యింది. నిజానికి మేడారం పేరులోనే ఒక మహత్తు ఉందేమో అనిపిస్తుంది. ఎందుకంటే ఈ పేరు చెప్పగానే గిరిజనులు సహా, ఇక్కడికి వచ్చే భక్తులు పులకించి పోతారు. కొత్త చైతన్యం కానవస్తుంది. అమ్మవారిని దర్శించుకోగానే సరికొత్త జీవితంలోకి అడుగు పెడుతుంటారు. అంతా అమ్మదయ అన్న ధీమాతో జీవనాయనం సాగిస్తుంటారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ జాతర నిర్వహణ జిల్లా పాలనా యంత్రాంగానికి ఒక పెద్ద సవాల్ లాంటిదే. అయితే వారు కూడా అలవోకగా ఈ జారతను నిర్వహిస్తుంటారు. అందుకు అమ్మదయ కూడా కారణం కావచ్చు. దాదాపు కోటి మందికి పైగా గిరిజనులు, గిరిజనేతరులు హాజరయ్యే ఈ జాతర గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలను ఇప్పటికీ పాటిస్తూ ప్రత్యేకంగా నిలిచింది. ఒక అటవీ కుగ్రామంలో మౌలిక సదుపాయాలు అంతంతమాత్రంగానే ఉన్న ప్రాంతంలో జరిగే ఈ జాతరను గిరిజన కుంభమేళాగా అభివర్ణిస్తారు. ఈ జాతరకు హాజరయ్యే భక్తజన కోటి ఏయేటికాయేడు పెరుగుతందే తప్ప తగ్గడం లేదు. కేవలం ఆ తల్లుల దర్శనం చేసుకుంటే చాలు తమ కష్టాలు మాయం అవుతాయన్న భరోసాతో భక్తులు వస్తుంటారు.అందుకే ఏటేటా భక్తుల రాక పెరుగుతోంది. ఎంతోమంది ఎడ్ల బండ్లలో మేడారానికి వచ్చి కనీసం మూడు రోజులు బస చేస్తారు. ఇక్కడే వంటావార్పు చేసుకుని తమ జీవితం ధన్యమయ్యిందని భావిస్తారు. మతాలు, దేశాలు, పద్ధతులు వేరైనా సరే జాతరలు సహజంగా జరిగేవే. కానీ, ఏ జాతరకూ లేని ప్రత్యేకతలు, ఏ జాతరలోనూ కనిపించని విశిష్టతలు మేడారంలో కనిపిస్తాయి. గలగల పారే సంపంగివాగులో పుణ్యస్నానాలు చేసే కుంభమేళా లాంటి దృశ్యాలు ఇక్కడా కనిపిస్తాయి. గణగణ మోగే గంటలు హిందూ దేవాలయాల వాతావరణాన్ని ప్రతిధ్వనిస్తాయి. కొండకోనల మధ్య జనసందోహం శబరిమలను తలపిస్తుంది. తలనీలాలు సమర్పించుకుని మొక్కులు చెల్లించే మరో తిరుమల ప్రత్యక్ష మవుతుంది. ఈ జాతర కేవలం కోయల సంప్రదాయాలను గౌరవించడం, గుర్తించడం వరకు మాత్రమే పరిమితం కాదు. నమ్మిన జనం కోసం ప్రాణమైనా ఇవ్వాలనే ఓ సందేశం కూడా అంతర్లీనంగా ఉంటుంది. యుద్ధంలో గెలిచిన కాకతీయులు సామ్రాజ్యాన్ని విస్తరించుకుని చక్రవర్తులయ్యారు. పోరాటం చేసిన మేడరాజులు మాత్రం దేవుళ్లు అయ్యారు. అయితే ఇక్కడికి వచ్చే వారెవ్వరూ గత చరిత్రలోకి వెళ్లరు. అమమవార్లపై ఉన్న నమ్మకంతో మొక్కులు చెల్లించుకుంటారు. మళ్లీమళ్లీ వస్తామని మొక్కుకుంటారు. మేడారం మహా జాతరకు అందుకే భక్తులు పోటెత్తుతారు. సమ్మక్క, సారలమ్మ దర్శనం కోసం లక్షలాదిగా తరలివస్తుంటారు. వరాలిచ్చే దేవతలుగా వెలుగొందుతున్న తల్లులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జాతర పరిసరాలు కిక్కిరిసిపోయిన, దర్శనం అవుతుందా కాదా అన్న సందేహం లేకుండా ముందుకు సాగుతుంటారు. మేడారం-పస్రా, మేడారం-తాడ్వాయి రహదారుల వెంట చెట్లకింద భక్తులు విడిది చేయడం ఆనవాయితీ. ప్రకృతి ఒడిలో వంటలు చేసుకొని విందుభోజనాలు చేస్తూ ఇళ్లకు తిరుగు ప్రయాణమవుతుంటారు. గుడిలో దేవుడు..పూజారి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పొర్లు దండాలు వంటివన్నీ ఏవీ లేని ఈ జాతర తెలంగాణ జాతరల్లో ప్రత్యేకంగా నిలిచిపోతుంది. కోటానుకోట్ల మందికి ఆర్థ్య దైవంగా సమ్మకక్క-సారలమల్మ జాతర నాలుగు రోజులు రంజుగా సాగనుంది.



# ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

- భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్యం
- ఒప్పందం కుదిరిందన్న ప్రధాని
- వాణిజ్య ఒప్పందంతో తగ్గనున్న స్కాచ్, కార్ల ధరలు



**న్యూఢిల్లీ, జనవరి 27:** భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కుదిరినట్లు ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. భారత్-ఈయూ మధ్య ఎఫ్‌టీఏ కుదిరింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు. మంగళవారం గోవాలో ఇండియా ఎనర్జీ వీక్- 2026ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా ట్రేడ్ డీల్ గురించి మాట్లాడారు. ఈ ఒప్పందంతో భారత్, ఐరోపా ప్రజలకు అద్భుతమైన అవకాశాలను అందిస్తుంది. ప్రపంచంలోనే పెద్ద ఆర్థికవ్యవస్థల మధ్య సమన్వయానికి నిదర్శనం. ప్రపంచ జీడీపీలో ఇండియా, ఈయూ ఉమ్మడి వాటా 25శాతం. ప్రపంచవాణిజ్యంలో ఇది మూడోవంతుకు సమానం. ఈ డీల్ ఇరువర్గాల మధ్య వాణిజ్యాన్ని పెంపొదించడమే గాకుండా.. ప్రజాస్వామ్యం, చట్టబద్ధపాలనపై మన నిబద్ధతను బలోపేతం చేస్తుందని మోదీ వెల్లడించారు. ఈ ప్రకటన అనంతరం హైదరాబాద్ హౌస్‌లో మోదీ, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయన్ సమావేశమయ్యారు. వారు ఇండియా-ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. ఇక ఈ ఎనర్జీ వీక్‌లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150 దేశాలకు చెందిన ప్రతినిధులు గోవాకు వచ్చారు. మీరంతా ఇంధన భద్రత, సుస్థిర భవిష్యత్తు గురించి మాట్లాడేందుకు భారత్‌కు వచ్చారు. మా వద్ద భారీ రిఫైనింగ్ సామర్థ్యాలు ఉ న్నాయి. ఈ విషయంలో మేం ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నాం. త్వరలో నంబర్‌వన్ స్థానానికి చేరుకుంటాం అని వెల్లడించారు. భారత్- యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పూర్తయింది. 18 సంవత్సరాల నిరీక్షణ తర్వాత భారతదేశం, యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడం వైన్, విస్కీ ప్రియులు, లగ్జరీ కార్ల అభిమానులకు ఆనందాన్ని ఇస్తోంది. ఈ ట్రేడ్ డీల్ ద్వారా భారతీయ వస్తువులకు యూరోపియన్ మార్కెట్ల తలుపులు తెరుచుకుంటాయి. యూరప్ నుంచి దిగుమతి అయిన వస్తువులు భారతదేశంలో చౌకగా లభిస్తాయి. ఈ ఒప్పందాన్ని 'అన్ని వాణిజ్య ఒప్పందాలకు తల్లి' అని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ అభివర్ణించారు. ప్రస్తుతం యూకే నుంచి భారత్‌కు దిగుమతి అవుతున్న స్కాచ్ విస్కీ, జిన్‌పై 150 శాతం సుంకాలను విధిస్తున్నారు. తాజా ఒప్పందం నేపథ్యంలో ఆ సుంకాలు 20 శాతానికి తగ్గుతాయి. అయితే దీనిని వెంటనే కాకుండా 5-10 సంవత్సరాల కాల వ్యవధిలో అమలు చేస్తారు. దీంతో యూరప్‌నకు చెందిన ప్రీమియం జిన్‌లు, వైన్, వోడ్కాలు చౌకగా లభిస్తాయి. అలాగే భారతీయ మద్యానికి కూడా ఈయూ సభ్య దేశాలలో పన్ను మినహాయింపులు లభిస్తాయి. మెర్సిడెస్, బీఎమ్‌డబ్ల్యూ, ఆడి వంటి యూరోపియన్ కార్లకు ప్రస్తుతం 100 శాతం పన్నులు విధిస్తున్నారు. ఒప్పందం తర్వాత ఆ పన్నులు నిర్ణయించిన కాల వ్యవధిలో పది శాతానికి తగ్గుతాయి. అయితే రూ. 25 లక్షల కంటే తక్కువ ధరకు అమ్ముడుపోయే అవకాశం ఉన్న కార్లను మాత్రం భారత్‌కు ఈయూ ఎగుమతి చేయదు. భారత ఆటోమొబైల్ పరిశ్రమను రక్షించడానికి ఈ నిబంధన పెట్టారు. యూరప్ నుంచి దిగుమతి అయ్యే కేన్సర్, ఇతర తీవ్రమైన అనారోగ్యాల చికిత్సలో ఉపయోగించే మందుల ధరలు కూడా తగ్గుతాయి. అలాగే యూరప్ నుంచి భారత్ దిగుమతి చేసుకునే వైద్య పరికరాల ధరలు కూడా తగ్గుతాయి. యూరప్ నుంచి దిగుమతి చేసుకునే విమానాల విడి భాగాలు, మొబైల్ ఫోన్లు, హైటెక్ ఎలక్ట్రానిక్ వస్తువులపై సుంకాలు తగ్గుతాయి. ఇది భారతదేశంలో గా÷-జడెట్ల తయారీ ఖర్చులను తగ్గిస్తుంది. తుది వినియోగదారునికి ప్రయోజనం చేకూరుస్తుంది. ముఖ్యంగా మొబైల్ ఫోన్లు చౌకగా లభించవచ్చు. ఇనుము, ఉక్కు, రసాయన ఉత్పత్తులపై సున్నా సుంకాల ప్రతిపాదన ఉంది. దీని వలన నిర్మాణ, పారిశ్రామిక రంగాలలో ముడి పదార్థాల ధరలు తగ్గుతాయి. అలాగే చాక్లెట్లు, సౌందర్య సాధనాలు, పలు గృహోపకరణాలు కూడా గతంలో కంటే చౌకగా లభిస్తాయి. ఇక, భారత్‌లో తయారయ్యే వస్త్రాలు, పాదరక్షలు, ఆటో భాగాలు, రత్నాలు, ఆభరణాలు, ఫర్నిచర్, క్రీడా వస్తువులు, రసాయనాలు, యంత్ర పరికరాలపై ఈయూ పన్నుల నుంచి మినహాయింపు లభిస్తుంది. ఈ మేరకు భారతీయ వస్త్ర, ఫుట్‌వేర్, ఆటో మొబైల్స్, ఇంజినీరింగ్ ఉత్పత్తుల సంస్థలు భారీగా లాభపడనున్నాయి.

# పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

## అఖిలపక్షం నిర్వహించిన కేంద్రం

## వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు



**న్యూఢిల్లీ, జనవరి 27:** బడ్జెట్ సమావేశాల్లో అన్ని విషయాలపై చర్చకు ప్రభుత్వం సిద్దంగా ఉందని అఖిలపక్ష భేటీలో కేంద్రం స్పష్టం చేసింది. అయితే చర్చకు అను- సరించాల్సిన తీరులో ముందుకు రావాలని కూడా సూచించింది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన మంగళవారం అఖజలపక్షభేటీ జరిగింది. సమావేశానంతనం వివరలాను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మీడియాకు వెల్లడించారు. అయితే 'వీబీ జీ రామ్ జీ' చట్టంపై చర్చ జరగాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో రివర్స్ గేర్ వేసి.. గతంలోకి వెళ్లలేమని, అది అసాధ్యమని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ఏదైనా ఒక్కసారి చట్టరూపం దాల్చాక దానిని పాటించాల్సిందేనన్నారు. ఈ నెల 28 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కేంద్రం మంగళవారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించింది. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ భేటీకి అధ్యక్షత వహించారు. ఆయా అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సమావేశం అనంతరం కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడారు. అయితే, బ్జడెట్ సమావేశాల నేపథ్యంలో.. సంబంధిత అంశాలపై చర్చలు జరపడమనేది నియమమని చెప్పారు. మోదీ ప్రభుత్వం ఎప్పుడూ నియమాలు, నిబంధనలను ఉల్లంఘించలేదన్నారు. రాజ్యాంగం ప్రకారం నడచుకుంటామని చెప్పారు. ఎంపీలంతా ప్రజాసమస్యలను లేవనెత్తేందుకే ఎన్నికయ్యారని, వారికి భావప్రకటనా స్వేచ్ఛ ఉంటుందని, కానీ.. ఇతర సభ్యులు చెప్పేది వినడం కూడా బాధ్యతేనని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగం అనంతరం సమావేశాల అజెండా పంచుకుంటామని చెప్పారు. సమావేశంలో తెలుగు రాష్ట్రాల నుంచి కెఆర్ సురేశ్ రెడ్డి, లావు కృష్ణదేవరాయలు, పిల్లి సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

# యాసిడ్ దాడుల కేసులో కీలక మలుపు

## నిందితుల ఆస్తులు వేలం వేసి, బాధితుకలు పరిహారం

## సుప్రీం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ కీలక ఆదేశాలు




**న్యూఢిల్లీ, జనవరి 27:** యాసిడ్ దాడుల కేసుల్లో బాధితులకు అండగా సుప్రీం కోర్టు నిలిచింది. వారికి అందచేస్తున్న పరిహారం సరిపోదని అభిప్రాయపడింది. నిందితుల ఆస్తులను వేలం వేసి బాధితులకు పరిహారంగా ఎందుకు ఇవ్వకూడదని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. జీవితాంతం చికిత్స, పునరావాసం కోసం ప్రస్తుతం బాధితులకు అందజేస్తున్న పరిహారం కనీసం రూ.3 లక్షలు సరిపోదని పేర్కొంది. ఈ విషయంలో మెరుగైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. ఈ దారుణమైన నేరాలను నివారించేందుకు అసాధారణమైన శిక్షలు అవసరమని, ఈ దిశగా చట్టంలో మార్పులు చేయాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సూచన చేశారు. యాసిడ్ దాడి బాధితురాలు షాహీన్ మాలిక్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం విచారించింది. బలవంతంగా యాసిడ్ తాగించిన ఘటనల్లో బాధితులకు తగిన పరిహారం, వైద్య సంరక్షణ సహా ఇతర ఉపశమనాలు లభించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. తనపై జరిగిన యాసిడ్ దాడి కేసులో ఇప్పటికే 16 ఏళ్లు పోరాడానని, కానీ.. ట్రయల్ కోర్టులో నిందితులందరూ నిర్దోషులుగా విడుదలయ్యారని ఆమె ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో పోరాడుతూ తన జీవితంలో విలువైన కాలాన్ని కోల్పోయానని చెప్పారు. అయితే.. బాధితురాలి తరఫున హైకోర్టులో మంచి న్యాయవాది ఈ కేసును వాదించేలా సర్వోన్నత న్యాయస్థానం చర్యలు తీసుకుంటుందని సీజేఐ హామీ ఇచ్చారు. ఏడాది వారీగా యాసిడ్ దాడుల కేసులు, కోర్టుల్లో వాటి ప్రస్తుత స్థితి, బాధితుల కోసం చేపట్టిన పునరావాస కార్యక్రమాల వంటి వివరాలను అందజేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీం కోర్టు ఆదేశించింది. బాధితులతో బలవంతంగా యాసిడ్ తాగించిన కేసుల వివరాలను కూడా అందించాలని చెప్పింది. బాధితుల విద్యార్హత, ఉద్యోగం, వైవాహిక స్థితి, వైద్య చికిత్స, దానికి అయిన లేదా అయ్యే ఖర్చుల వివరాలను కూడా సమర్పించాలని తెలిపింది. నాలుగు వారాల్లోగా వివరాలను అందజేయాలని ఆదేశించింది.

# బడ్జెట్ పద్దులకు తుది మెరుగులు

## నార్త్ బ్లాక్‌లో హల్వా వేడుకలు

## పాల్గొన్న ఆర్థికమంత్రి నిర్మలా సీతరామన్

**న్యూఢిల్లీ, జనవరి 27:** ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోయే కేంద్ర బడ్జెట్‌కు సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా ఏటా నిర్వహించే హల్వా వేడుకను ఆర్థిక శాఖ కార్యాలయం నార్త్ బ్లాక్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ వేడుకలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సహాయ మంత్రి పంకజ్ చౌధరీ పాల్గొన్నారు. అలాగే ఆర్థిక శాఖ పరిధిలోని అన్ని విభాగాల కార్యదర్శులు, బ్జడెట్ రూపకల్పనలో భాగమైన అధికారులు కూడా హాజరయ్యారు. అనంతరం ఆమె బ్జడెట్ ప్రెస్‌ను పరిశీలించారు. ప్రింటింగ్, ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రవేశపెట్టడం ఇది వరుసగా తొమ్మిదోసారి. ఒక వైపు అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, మరోవైపు మన దేశం 7.4శాతం వృద్ధి సాధిస్తున్న తరుణంలో ఈ బడ్జెట్ వెలువడనుంది. హల్వా వేడుకతో బ్జడెట్ లాక్-ఇన్ పీరియడ్ ప్రారంభం అవుతుంది. అంటే బ్జడెట్ తయారీలో ప్రత్యక్షంగా పాల్గొనే అధికారులు, సిబ్బంది పార్లమెంట్‌లో వార్షిక పద్దును ప్రవేశపెట్టేవరకు ఆ నార్త్ బ్లాక్‌లోనే ఉంటారు. వారు బయటకు వెళ్లడానికి వీలుండదు. వారు ఎల్లప్పుడూ సీసీటీవీ కెమెరాలు, భద్రతా సిబ్బంది నిఘాలో ఉంటారు. కనీసం వారు ఫోన్ చేయడానికి కూడా వీలుండదు. ఒకసారి పార్లమెంట్‌లో నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రసంగం పూర్తయిన తర్వాతే వీరు బయటకు వస్తారు. అంటే ఐదురోజులపాటు వీరికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఉండవన్నమాట. 1950లో బడ్జెట్ ముద్రణ పక్రియ కొనసాగుతున్న సమయంలో లీక్ అవ్వడంతో ఈ లాక్-ఇన్ నిర్ణయం తీసుకున్నారు.



# అజిత్ పవార్ మృతి పట్ల

## విచారం వక్తం చేసిన : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**జీ న్యూస్, న్యూఢిల్లీ:** బుధవారం మహారాష్ట్రలోని బారామతి సమీపంలో జరిగిన విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ దుర్మరణం చెందిన వార్త దిగ్భ్రాంతికి గురిచేసిందని దాదాపు నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో.. ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి, రాజకీయాల్లో రాణిస్తూ.. డిప్యూటీ సీఎం స్థాయికి ఎదిగారు. మహారాష్ట్రకు సుదీర్ఘకాలం డిప్యూటీ సీఎంగా పనిచేసిన వ్యక్తిగా నిలిచారన్నారు. మహారాష్ట్ర గ్రామీణ ప్రాంతాల్లో మరీ ముఖ్యంగా పశ్చిమ మహారాష్ట్ర ప్రాంతంపై పట్టు సంపాదించి.. తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. వారి అకాల మరణం, మహారాష్ట్ర ప్రజలకు, మహారాష్ట్ర ప్రభుత్వానికి, ఎన్డీయే కూటమికి తీరని లోటని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజల తరపున, కేంద్ర బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖ తరపున వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. అజిత్ పవార్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఎన్నికలు ప్రశాంతంగా

## జరిగేందుకు అందరు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**జీ న్యూస్, జగిత్యాల:** ఎన్నికల కోడ్ నియమావళిని అందరు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో మిని సమావేశ హాల్ లో ఏర్పాటు చేసిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. వీరితో పాటు జిల్లా అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ ( లోకల్ బాడీ) బి. రాజ గౌడ్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలకు సంబంధించిన గోడ రాతలు, వాల్‌పోస్టర్, ఫ్లెక్సీ బ్యానర్లు తొలగించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల దూరం నిబంధన పాటించాలని కోరారు. ఎన్నికలు జరుగు 5 మున్సిపాలిటీల్లో అనుమతులు లేకుండా సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతి నిధులు ఎన్నికల నియమావళి పాటించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలకు లోబడి ఎన్నికల ఖర్చును వినియోగించుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఎన్నికల ప్రచార కరపత్రాలపై తప్పనిసరిగా ప్రింటర్ల సమాచారం ఉండాలని రాజకీయ పార్టీలకు సూచించారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణం లో జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు సంహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నోడల్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా ఎన్నికల విభాగం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలి

**జిల్లా కలెక్టర్ కె హేమావతి**




**జీ న్యూస్, కరీంనగర్:** ఎస్సీ కార్పొరేషన్ పెండింగ్ అప్లికేషన్లను త్వరగా పరిష్కరించి లబ్ధిదారులకు జీవనోపాదులు కల్పించాలని జిల్లా కలెక్టర్ కె హేమావతి బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో బ్యాంకర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా జిల్లాలో 2020-21 సంవత్సరానికి గాను నిర్దేశిత లక్ష్యాల మేరకు డైరీ ఫార్మ్స్ ఏర్పాటు ఇతర ఆర్థిక సహాయపథకాలు కొన్ని పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీతో బ్యాంకు రుణాలు మంజూరు అయితే జీవనోపాదులు ఏర్పాటు చేసుకోవడానికి లబ్ధిదారులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని నిరుపేదలైన ఇలాంటి వారికి బ్యాంకర్లు చేయూతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆయా దరఖాస్తులలో ఎక్కువగా ఎస్బిఐ, యుబిఐ, టిజిబి లలో ఉన్నాయని బ్యాంకర్లు ఆయా దరఖాస్తులను మరొకసారి పరిశీలించి అర్హత ఉన్నవారికి రుణాలను త్వరగా మంజూరు చేయాలని అదేవిధంగా రుణాలు పొందడానికి ఏదేని కారణాలతో అర్హత లేనిచో వారికి ఆ వివరాలను తెలియజేయాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఇడి విజయ్ భార్గవ్, ఎల్డిఎం హరిబాబు, బ్యాంకుల రీజినల్ మేనేజర్స్, మేనేజర్స్ తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా.. ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

## ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్

**జీ న్యూస్, వేములవాడ:**

స్వేచ్ఛగా.. ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహ ణకు ఏర్పాట్లు చేశామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన నేప థ్యంలో వేములవాడ మున్సిపల్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీక రణ కేంద్రాన్ని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల్లో ఓటర్ జాబితా, రిజర్వేషన్ జాబితా, నో డ్యూ సర్టిఫికెట్, ఇతర ఏర్పాట్లను పరిశీలించి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల్లో తగిన సంఖ్యలో సిబ్బంది అందుబాటులో ఉండాలని, క్యూలైన్ నిర్వహణ, తదితర అంశాలపై దృష్టి సారించాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. ప్రతి నామినేషన్ కేంద్రంలో గడియారం ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థులు, ప్రజలకు త్రాగునీరు, తదితర సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలు, నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరగకుండా పర్యవేక్షణ జరపాలని అధికారులకు ఆదేశించారు. నామినేషన్ దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ నేటి నుండి ఈ నెల 30 వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుంచి 05.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. నామినేషన్ కేంద్రంలోకి అభ్యర్థితో పాటు ఇద్దరికి మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. నామినేషన్ కేంద్రం వద్ద 100 మీటర్ల వరకు రెండు వాహనాలకు అనుమతి ఉంటుందని తెలిపారు. వేములవాడలో 28 వార్డులకు సంబంధించి.. 10 మంది ఆర్‌ఓలు, 10 మంది ఏఆర్‌ఓలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా నియమించామని తెలిపారు. ఎస్ఎస్టీ, ఎఫ్ఎస్టీ టీం లను నియమించామని విచారించారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నూతన బ్యాంకు ఖాతా, అఫిడవిట్, బలపరిచే వారి వివరాలు, మిగతా పత్రాలు సమర్పించాలని సూచించారు. ప్రతి మున్సిపల్ కేంద్రంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని తెలిపారు. వారి వద్ద పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. జిల్లా యంత్రాగం, మున్సిపల్, పోలీసుల ఆద్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, తహసీల్దార్ జయంత్



# అల్ఫోర్స్ లో ఘనంగా సమ్మక్క సారక్క జాతర మహోత్సవం

**జీ న్యూస్, కరీంనగర్:** సమ్మక్క సారక్క జాతర మహోత్సవం తెలంగాణలో అతిపెద్ద గిరిజన పండుగని కుంభమేళా తలపించే విధంగా ఈ మహోత్సవాన్ని మేడారం తోపాటు ఇతర ప్రాంతాల్లో సైతం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో జాతర మహోత్సవం ప్రారంభం సందర్భం గా నిర్వహించినటువంటి ప్రత్యేక వేడుకల కు ముఖ్య అతిథిగా హాజరై సాంప్రదా యంగా జ్యోతి ప్రజ్వలన చేసి సమ్మక్క సారక్క చిత్రపటాలకు పూజ కార్యక్రమాన్ని నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడారంలో నిర్వహించే ఈ జాతరకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నదని 2014లో అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించడం జరిగిందని రెండేళ్ల ఒకసారి నిర్వహించుకునే ఈ పండుగ మన రాష్ట్రంతో పాటు పొరుగు రాష్ట్రాలైన ఛత్తీస్గడ్, ఒరిస్సా, జార్ఖండ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుండి అత్యధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తా రని అమ్మవార్లను దర్శించుకుంటారని చెప్పారు. నాలుగు రోజులపాటు ఉత్సవం లా కొనసాగినటువంటి ఈ జాతర తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్తుంద ని గుర్తు చేశారు. గిరిజనుల ఆరాధ్య దైవమైన సమ్మక్క-సారక్క వీరోచిత పోరాటం చేశారని మరియు ప్రజలకు అన్యాయంపై పోరాటం చేశారని గుర్తు చేస్తూ సమ్మక్క సారక్కలను ఆరాధించిన వారికి విజయాలు కలుగుతాయని వారు అన్నారు. ఈ జాతర మహోత్సవంలో సాంప్రదాయబద్ధంగా బెల్లం నైవేద్యంగా సమర్పించడం ఒక గొప్ప ఆనవాయితి అని తెలుపుతూ 900 సంవత్సరాల చరిత్ర కలిగినటువంటి ఈ జాతర నేటికి తరగని ఉత్సాహంతో నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమని తెలియజేశారు. ప్రజలందరూ ఈ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రేమ ఆప్యాయలతో నిర్వహించుకుని అభివృద్ధికి పాటుపడాలని వారు చెప్పారు మరియు ప్రజలందరికీ మేడారం సమ్మక్క సారక్క జాతర మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల సందర్భంగా ప్రాంగణాన్ని సంప్రదాయబద్ధంగా అలంకరించి సుమారు వందమంది విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పండుగ వాతావరణం రెట్టింపు చేశారు. వేడుకలను భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి సమ్మక్క సారక్క వైభవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.




# నిబంధనల ప్రకారం నామినేషన్ ప్రక్రియ



## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను

## సందర్శించిన కలెక్టర్

**జీ న్యూస్, కరీంనగర్:**

ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, నామినేషన్ ఫారాలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆయా వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దాఖలైన నామినేషన్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకుని, వెంటవెంటనే రోజు వారీగా టీ.పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, వారి సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 30వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని సూచించారు. నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలన జరిపేలా అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలను పక్కాగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. కలెక్టర్ వెంట జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్, హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ ఉన్నారు.

# ఎక్సైజ్ కానిస్టేబుల్ పై

## దాడి చేసిన నిందితులపై కఠిన చర్యలు

నిజామాబాద్, ప్రతినిధి, జనవరి 28 (ప్రజా రక్షణ) అక్రమంగా రవాణ అవుతున్న గంజాయిని పట్టుకునే ప్రయత్నంలో నిందితులు ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యపై కారుతో ఢీ కొట్టి ప్రాణాపాయ స్థితిలోకి నెట్టిని నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ స్టేట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటి అఫిసర్స్ అసోసియేషన్ డిమాండ్ చేశారు. గంజాయి అక్రమార్కులు కారుతో ఢీ కొట్టిన తీవ్రంగా గాయపడిన సౌమ్యకు మెరుగైన వైద్యం అందించడానికి చర్యలు చేపట్టిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు తెలంగాణ స్టేట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటి అఫిసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూర కృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కానిస్టేబుల్ సౌమ్యకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి.హరికిరణ్, అడిషనల్ కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషి, నిజామాబాద్ ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ సోమిరెడ్డి, డీపీఈఓ మల్లారెడ్డి కి అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. సౌమ్య తక్షణ చికిత్స కోసం రూ. 10 లక్షలను మంజూరు చేయించడం హర్షనీయమని, సౌమ్య కుటుంబానికి అసోసియేషన్ అండగా ఉంటుందని అధ్యక్షులు సూర కృష్ణ తోపాటు ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రావు, కోశాధికారి సూర కిష్టయ్య , జాయింట్ సెక్రటరీ పి. వెంకటేష్, అర్గనైజింగ్ కార్యదర్శి శ్రవణ్, గౌరవ అధ్యక్షుడు మధుబాబు తెలిపారు.

# నామినేషన్ కేంద్రాల్లో పరిశీలించిన అదనపు కలెక్టర్

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి, జనవరి 28 (ప్రజా రక్షణ) మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా నామినేషన్ కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# అభ్యర్థుల నామినేషన్లు దాఖలు.

**జీన్యూస్, కరీంనగర్ :** కరీంనగర్ నగరపాలక సంస్థ లో మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ పర్యవేక్షణ లో పోలీస్ బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిసింది.నగరంలోని మొత్తం 66 డివిజన్లకు సంబంధించి 33 నామినేషన్ కౌంటర్లలో రిటర్నింగ్,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు అభ్యర్థుల నామినేషన్ల ను స్వీకరించి..ఎన్నికల సంఘం రూపొందించిన ఆన్ లైన్ టి పోల్ వెబ్ సైట్ లో వివరాలను ఎప్పటికప్పుడు పొందుపరిచారు.మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో మొత్తం 76 మంది అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేయగా 66 డివిజన్ల లో మొత్త 80 నామినేషన్లు రావడం జరిగింది. నామినేషన్ల ప్రక్రియను కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ స్వయంగా రిటర్నింగ్ అధికారుల కౌంటర్లను సందర్శించి తనిఖీ చేసి పరిశీలించడం జరిగింది. అంతే కాకుండా నగరపాలక సంస్థ కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా కమీషనర్ నామినేషన్ ప్రక్రియ జరుగుతున్న తీరును క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు, జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు ఎన్నికల నియమ నిబంధనలను అనుసరించి మొదటి రోజు సీసీ కెమెరాల పర్యవేక్షణ, పోలీస్ బంధోబస్తు మధ్య డివిజన్ల వారిగా పోటీ అభ్యర్థుల నామినేషన్లు స్వీకరించడం జరిగిందని తెలిపారు. రిటర్నింగ్ అధికారులు ధాఖలైన ప్రతి నామినేషన్ ప్రత్రాన్ని ఎన్నికల నియమావళి అనుసరించి ఉందా లేదా అన్న కోణంలో తనిఖీ చేసి పరిశీలన చేస్తూ ఎన్నికల సంఘం రూపొందించిన ఆన్ లైన్ టీ పోర్టర్ లో ఎప్పటికప్పుడు నామినేషన్ల వివరాలను నమోదు చేయడం జరిగిందని తెలిపారు. నామినేషన్ల దాఖలు చేసే అభ్యర్థులు నో డ్యూ





సర్టిఫికేట్ ను కళాభారతి లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ ద్వారా పొందాలన్నారు. ఆస్తి పన్ను, నల్లా పన్నులు, ఇతర పన్నులు మ్యాన్యువల్ గా కానీ, ఆన్ లైన్ లో కాని, డివైస్ ద్వారా చెల్లించిన రిసిప్ట్ ను కౌంటర్ లో చూపించి నో డ్యూ సర్టిఫికేట్ పొందాలన్నారు.ఎన్నికల కమిషనర్ ఆదేశాల ప్రకారం నామినేషన్ ధాఖలు చేసే అభ్యర్థి కొత్త బ్యాంక్ అకౌంట్ ఖాతాను తెరిచి..నామినేషన్ సెట్టుతో రిటర్నింగ్ అధికారికి సమర్పించాలని తెలిపారు. నగరపాలక సంస్థ కార్పోరేషన్ లో పోటి చేస్తున్న అభ్యర్థులు 1.50 లక్షలకు మించ కుండ ఖర్చులను చూపాలని కోరారు. అంతే కాకుండా పోటి చేసే అభ్యర్థులు ప్రచార రథాలు, ఇతర వహానాల వినియోగం కోసం పోలిస్ శాఖ వారి వద్ద ఎన్ ఓ సి పొంది ఎంసీసీ, నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగంలో అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అంతే కాకుండా ప్రచార ర్యాలీలు, రోడ్ షోలు, పబ్లిక్ మీటింగ్ లు, స్టార్ కంపేనర్స్ తో ప్రచారం కోసం పోలీస్ శాఖ ఒన్ ఓ సి పొంది ఎంసీసీ టౌన్ ప్లానింగ్ విబాగంలో దరఖాస్తు చేస్కోని అనుమతి పొందాలని తెలిపారు.

మొత్తం 66 డివిజన్ల కు గాను 76 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా 80 నామినేషన్లు రావడం జరిగింది.

ఆప్ పార్టీ 1, బిఎస్ పి 1, బీజేపీ 32, సిపిఐ ఎం 0, కాంగ్రెస్ 25, ఏఐఎంఐఎం 3, బిఆర్ఎస్ 13, టిడిపి 0, వైఎస్ ఆర్ సి పి 0, రికగ్నైస్డ్ అదర్ స్టేట్& రిజిస్టర్డ్ పోలిటికల్ పార్టీస్ టీజిఎస్ఈసి 1, ఇండిపెండెంట్ 4, మొత్తం 80 నామినేషన్ సెట్లు.

# మారం జగదీశ్వర్ కు ఘన సన్మానం

### ఆల్ ఇండియా ప్రభుత్వ ఉద్యోగుల సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రెండవ సారి ఎన్నిక

**జీన్యూస్, కరీంనగర్ :**

తెలంగాణ ఎన్జీవోల కేంద్ర సంఘం అధ్యక్షులు,రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్,ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ సంస్థ వైస్ ప్రెసిడెంట్‌గా రెండవసారి ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక టీఎన్జీవోల సంఘ భవనం, కరీంనగర్ లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి తెలంగాణ ఎన్జీవోల సంఘ నాయకులు, గెజిటెడ్ అధికారులు,



పెన్షనర్ల సంఘ నాయకులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు, డ్రైవర్ల సంఘం నాయకులు, నాలుగో తరగతి ఉద్యోగ సంఘం నాయకులు మరియు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై తమ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ ని శాలువాతో సత్కరించి, గజమాలలు, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఉద్యోగుల హక్కుల సాధనలో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, ఉద్యమాలకు నాయకత్వం వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, జగిత్యాల జిల్లా అధ్యక్షులు నాగేందర్ రేడ్డి జిల్లా సహ అధ్యక్షులు ఓంటేల రవీందర్ రెడ్డి కేంద్ర సంఘం నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి, రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మేందర్ సింగ్, మేన్నేని సందీప్ రావు, గెజిటెడ్ అధికారులు కాళీచరణ్, అరవింద్ రెడ్డి, అభినయ్ రెడ్డి, రామ్మోహన్ మాజీ కార్యదర్శి ఎం.ఏ. హమీద్ కరీంనగర్ పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ .వెలిచాల సుమంత్ రావు, కరీంనగర్ రూరల్ అధ్యక్షులు కోడూరి వాస్తవి గౌడ్,కార్యదర్శి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు ఇరుమల్ల శారద, సబితా, సునీత, విజయలక్ష్మి ,హరిప్రియ, శైలజ, గంగారపు రమేష్ గౌడ్, తిమ్మాపూర్ తాలూకా అధ్యక్షులు పోలు కిషన్, కార్యదర్శి అంబటి నాగరాజు, చొప్పదండి తాలూకా అధ్యక్షులు కామ సతీష్ పటేల్, కార్యదర్శి గిరిధర్ రావు, పెన్షనర్ల సంఘం నాయకులు కేశవరెడ్డి, లింగయ్య, మోసం అంజయ్య డ్రైవర్ ల సంఘం నాయకులు నవాబ్ తదితరులు పాల్గొన్నారు,

## నామినేషన్ ప్రక్రియను

### క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



**జీన్యూస్, సిద్దిపేట :** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు – 2026 ప్రక్రియలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి చేర్యాల పట్టణంలోని పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పురపాలక సంఘం దుబ్బాక మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన నామినేషన్ ప్రక్రియను ను జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ మునిసిపాలిటీ ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేశారు. మన జిల్లాలో చేర్యాల, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ మున్సిపాలిటీలో నేటి నుంచి 3 రోజుల పాటు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆయా మున్సిపల్ సెంటర్ లో నామినేషన్ స్వీకరించడం జరుగుతుంది. 4 మున్సిపాలిటీల్లో 72 వార్డులలో 176 పోలింగ్ స్టేషన్ లలో ఫిబ్రవరి 11 వ తేదీన పోలింగ్, 13 వ తేదీన కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం సెంటర్ చుట్టు 100 మీటర్లలో 144 సెక్షన్ అమలుతో పాటు నామిని అభ్యర్థితో పాటు ఇద్దరిని మాత్రమే లోపలికి పంపించాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. నామిని అభ్యర్థి సెంటర్ కి వచ్చిన సమయం నుండి నామినేషన్ వేసి బయటికి వెళ్ళే సమయాన్ని నోట్ చేసుకుని మొత్తం ప్రక్రియను వీడియో తీయించాలని మున్సిపల్ కమిషనర్లు ఆదేశించారు. నామినేషన్ సెంటర్ లో ఫోన్ అనుమతి లేదని అన్ని సెంటర్లలో 100 శాతం వెబ్ కాస్టింగ్ చేస్తున్నామని తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల

### నామినేషన్ కేంద్రం వద్ద బందోబస్తు



**జీన్యూస్, మెదక్:**

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రం వద్ద బందోబస్తును పరిశీలించిన జిల్లా అదనపు ఎస్పీ మహేందర్.. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన సందర్భంగా మెదక్ మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రం వద్ద బందోబస్తును జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. నామినేషన్ కేంద్రానికి అభ్యర్థితో పాటు ఒకరు లేదా ఇద్దరు ప్రతిపాదకులు (Proposers) మాత్రమే అనుమతించబడతారని తెలిపారు. అభ్యర్థులు మరియు వారి అనుచరులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాలను దూరంగా పార్క్ చేయాలని, గుంపులుగా రావడం, నినాదాలు చేయడం, ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ, మెటల్ డిటెక్టర్లు, బారికేడ్లు, ట్రాఫిక్ నియంత్రణ వంటి భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.జిల్లాలో శాంతియుత, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ వెంట మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్, ఎస్ఐలు లింగం, విఠల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వెల్నెస్ సెంటర్లో మందుల కొరతను దూరం చేయాలి



**జీన్యూస్, సిద్దిపేట:** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని వెల్నెస్ సెంటర్లో ఇటీవల వివిధ విభాగాల్లో వైద్య సేవలు అందుబాటులోకి రావడం హర్షణీయమని, అయితే ఆ సేవలకు అనుగుణంగా అవసరమైన మందులు అందుబాటులో లేకపోవడం వల్ల రోగులు, ముఖ్యంగా వృద్ధాప్య దశలో ఉన్న పింఛనర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ (SGPAT) సిద్దిపేట జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షులు చిల్ల నర్సింహులు, ప్రధాన కార్యదర్శి బో రెడ్డి మధుసూదన్ రెడ్డిలు ఆందోళన వ్యక్తం చేశారు. వెల్నెస్ సెంటర్‌కు వచ్చే రోగులకు వివిధ వ్యాధులకు అవసరమైన మందులు సరిపడా లేకపోవడం వల్ల వైద్య సేవల ప్రయోజనం పూర్తిగా అందడం లేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వైద్య సేవలకు అనుగుణంగా అన్ని రకాల అవసరమైన మందులు వెల్నెస్ సెంటర్లో అందుబాటులో ఉంచాలని కోరుతూ జిల్లా కమిటీ పక్షాన వైద్యాధికారికి మెమోరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జోగు బిక్షపతితో పాటు జిల్లా నాయకులు నాగేందర్, భగవాన్ రెడ్డి, హనుమంత రెడ్డి, కాశీనాథ్, బాల నరసయ్య, అన్నమరెడ్డి, తిరుపతి, రవీందర్, కృష్ణమూర్తి, దయాకర్ రెడ్డి, శ్రీనివాస్, సిహెచ్. మల్లయ్య, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**జీన్యూస్, పెద్దపల్లి:** నామినేషన్ల స్వీకరణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు




చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అర్బన్ లోకల్ బాడీస్ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేశామని అన్నారు. జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో వచ్చిందని కలెక్టర్ తెలిపారు. నేటి నుంచి జనవరి 30 వరకు నామినేషన్లను స్వీకరిస్తున్నామని అన్నారు. పెద్దపల్లి, మంథని సుల్తానాబాద్ మున్సిపాలిటీలలో మున్సిపల్ కార్యాలయాలలో నామినేషన్లు స్వీకరిస్తున్నామని, రామగుండం నగరపాలక సంస్థకు సంబంధించి నామినేషన్ స్వీకరణ కోసం 8 సెంటర్లను ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 124 వార్డుల పరిధిలో 62 రిటర్నింగ్ అధికారులు, 62 అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నియమించామని తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎలక్షన్ అబ్జర్వర్లు పద్మజ రాణి, సుజాత, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అజిత్ పవార్ మృతి పట్ల మంత్రి సీతక్క సంతాపం

**జీన్యూస్, కరీంనగర్ :** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ అకాల మరణం పట్ల మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అజిత్ పవార్ మరణం మహారాష్ట్ర రాజకీయాలకు, ప్రజా జీవితానికి తీరని నష్టమని ఆమె అన్నారు. ప్రజాసేవలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో పవార్ కుటుంబ సభ్యులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు మంత్రి సీతక్క ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తి ఇవ్వాలని ఆమె ఆకాంక్షించారు.

## జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులుగా డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి

**జీన్యూస్, సిరిసిల్ల:**

తెలంగాణ రెరా సెక్రటరీ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులుగా నియామకమయ్యారు. ఈ సందర్భంగా బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. జిల్లా కేంద్రంలోని పంచాయతీ రాజ్ అతిథి గృహంలో అందుబాటులో ఉంటారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏమైనా ఫిర్యాదులు చేయాలనుకునే వారు సంప్రదించాలని డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

## మట్టికుండలే కదా అని లైట్ తీసుకోవద్దు..

# ప్రయోజనాలు బోలెడు!





### సహజసిద్ధమైన చల్లదనం

మట్టికుండలు నీటిని నేచురల్ గా చల్లబరిచే అద్భుతమైన సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. మట్టి కుండ రంధ్రాల గోడల ద్వారా నీరు చొచ్చుకుపోతున్నప్పుడు అది బాష్పీభవన శీతలీకరణ ప్రక్రియకు లోనవుతుంది. ఇది దాహాన్ని సమర్థవంతంగా తీర్చడమే కాకుండా మితమైన శరీర ఉష్ణోగ్రతను నిర్వహించడానికి సహాయపడుతుంది. అంటే వేడి చేయడం వంటి సమస్యలు రావు. అంతేకాకుండా వేడి వాతావరణంలో వినియోగానికి అనువైనదిగా చేస్తుంది. అదేవిధంగా, మట్టికుండలోని బంకమట్టి రంధ్రాల స్వభావం ప్రాథమిక వడపోత వ్యవస్థగా పనిచేసి మలినాలను తొలగిస్తుంది.. మరింత సహజమైన రుచిని అందిస్తుంది. మట్టికుండ నీటిలో పోషకాలు, సహజ ఖనిజాలు మన బాడీలోని గాయాలను వేగంగా నయం చేస్తాయి. ఇది గాయాల వల్ల వచ్చే సైడ్ ఎఫెక్ట్స్‌ని తగ్గిస్తాయి.

రాష్ట్రంలో రోజురోజుకూ ఎండలు ముదిరిపోతున్నాయి. ప్రతి హాట్ సమ్మర్లో రోడ్ల మీద ఎక్కడ-చూసిన మట్టి కుండలు అమ్ముతుండేటోళ్లు కనబడుతుంటారు. సమ్మర్ లో మాత్రమే మట్టి-కుండలకు ఫుల్ డిమాండ్ ఉంటుంది. పెద్ద పెద్ద ఫ్రిడ్జ్ లు ఉన్నోళ్లు కూడా చాలామంది సమ్మర్ లో వాటిని పక్కనపెట్టి మట్టికుండలు కొనుక్కొని అందులో నీటిని తాగుతుంటారు. అలాంటి మట్టి కుండలను లైట్ తీసుకోవద్దని నిపుణులు చెబుతున్నారు. మట్టికుండలో స్టోర్ చేసిన నీళ్లు తాగడం ఆరోగ్యానికి చాలామందికి అని శతాబ్దాలుగా మన పెద్దలు, నిపుణులు చెబుతుంటడం మనం విన్నాం. అయితే మనదేశంలో మాత్రమే కాదండోయ్ ప్రపంచంలో-ని చాలా దేశాల్లో ఈ సంప్రదాయం పాటిస్తుంటా-రు. అయితే చాలామంది ఇప్పటికీ మట్టికుండలో నీళ్లు తాగడం వెనుక చాలా కారణాలే ఉన్నాయి. అవేంటో తెలుసుకుందాం..





### పర్యావరణ ప్రయోజనాలు..

కుండలని బంకమట్టితో తయారు చేస్తారు. ఇది సహజం-గానే ఆల్కలీన్ కాబట్టి నిల్వ చేసిన నీటి పీహెచ్ లెవల్స్ కంటే బ్యాలెన్డ్‌స్‌గా ఉంటుంది. దీని వల్ల జీర్ణ సమస్యలు రావు. మట్టి కుండల్లో నీరు త్రాగడానికి ఎంచుకోవడం వల్ల పర్యావ-రణ ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ప్లాస్టిక్ కంటైనర్ల మాదిరిగా కాకుండా,మట్టి కుండలు బయోడిగ్రేడబుల్, నీటిలోకి హానికరమైన రసాయనాలను విడుదల చేయవు.



## జీర్ణ సమస్యలకు చెక్

మట్టికుండలోని నీటిని తాగితే ఇందులోని సహజ ఖనిజాలు ఒంట్లో వేడిని తగ్గిస్తాయి. దీంతో వేడి వల్ల వచ్చే సమస్యలు తగ్గుతాయి. మలబద్ధకం, కంటి సమస్యలు, చికాకు, దురద వంటి సమస్యలు దూరమవుతాయి. మట్టి కుండ నీటిని ఎంచుకోవడానికి అత్యంత బలమైన కారణాలలోమరొకటి ఏంటటే పోషకాల శోషణను పెంచే సామర్థ్యం. మట్టిలో ఉండే కాల్షియం, మెగ్నీషియం, ఇనుము వంటి ట్రేస్ మినరల్స్ కుండలో ఉండటం వల్ల నీటిని సూక్ష్మంగా సుసంపన్నం చేస్తాయి. ఇటువంటి ఖనిజాలతో నిండిన నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరంలోని మొత్తం ఆరోగ్యం, ఖనిజ సమతుల్యత మెరుగుపడతాయి. గ్యాస్, అజీర్ణం, గ్యాస్ట్రిక్ సమస్యలతో బాధపడుతుంటుంటే మంచినీటి కుండలో ఉంచిన నీరు తాగాలి. దీనివల్ల పొట్ట ఆరోగ్యంగా ఉంటుంది. మట్టి కుండలో ఉంచిన నీరు 4 గంటల తర్వాత ఆటోమేటిక్ గా ఫిల్టర్ చేయబడుతుంది..దీనికి ఏ విధమైన RO-UV ఫిల్టర్ అవసరం లేదు.






## ఒక్క నెల రోజులు షుగర్ బంద్ చేయండి..

# తరువాత మీరే తినరు!



ప్రతి ఒక్కరూ రోజూవారీ జీవన విధానంలో ఏదోరకంగా చక్కెరను తీసుకుంటారు. రకరకాల స్వీట్ డ్రింక్స్ తాగడం లేదా తీపి ఆహార పదార్థాలను తీసుకుంటుంటారు. అయితే చక్కెరను ఎక్కువగా తీసుకోవడం ద్వారా డయాబెటిస్, ఊబకాయం, గుండె జబ్బులు వంటి వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. ఆరోగ్యకరమైన జీవనశైలిని అందరూ అలవర్చుకోవాలని నిపుణులు సూచనలు చేస్తున్నారు. అయితే ఒక నెల రోజుల పాటు చక్కెర మానేస్తే శరీరంలో వచ్చే మార్పులేంటో తెలుసా? మన శరీరం అప్పుడు ఎలా స్పందిస్తుంది? ఆరోగ్యానికి ఇది ప్రయోజనమా, నష్టమా అనే వివరాలను తెలుసుకుందాం. ఒక నెల పాటు మీరు చక్కెర తినడం పూర్తిగా మానేస్తే బరువు తగ్గుతారు, మీ మొత్తం ఆరోగ్యం బాగా మెరుగుపడుతుంది. మీరు మీ ఆహారం నుండి అదనపు చక్కెరను తొలగిస్తే మీ బరువును 2 నుండి 5 కిలోల వరకు తగ్గించవచ్చని నిపుణులు అంటున్నారు. అయితే ఇది మీ జీవక్రియ, ఆహారం, శారీరక శ్రమపై ఆధారపడి ఉంటుంది. చక్కెర కేలరీలను పెంచుతుంది, దాని చుట్టూ కొవ్వు పేరుకుపోవడానికి దారితీస్తుంది. చక్కెర తినడం మానేసిన తర్వాత కొన్ని రోజులలో మీరు తలనొప్పి, మానసిక కల్లోలం, అలసట వంటి లక్షణాలను అనుభవించడం ప్రారంభిస్తారు. కేవలం ఒక వారం తర్వాత మీ ఎనర్జీ లెవల్స్ స్థిరంగా ఉంటాయి, చక్కెర లేదా తీపి తినాలన్న మీ కోరికలు తగ్గుతాయి. రెండవ వారంలో మీ జీర్ణక్రియ మెరుగ్గా ఉంటుంది.. మీ చర్మం స్పష్టంగా కనిపిస్తుంది, మీ దృష్టి మెరుగ్గా ఉంటుంది. మూడవ,నాల్గవ వారాల నాటికి మీ శరీరం శక్తి కోసం మీ శరీరంలో నిల్వ ఉన్న కొవ్వును కాల్చడం ప్రారంభిస్తుంది. ఇది బరువు తగ్గడానికి కారణమవుతుంది. చక్కెర లోపం తగ్గుతుంది. మధుమేహాన్ని నివారిస్తుంది, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ముఖ్యమైన విషయం ఏమిటంటే మీరు చాలా సంవత్సరాలు ఆరోగ్యంగా జీవించగలుగుతారని నిపుణులు చెబుతున్నారు. చక్కెరకు బదులుగా పండ్లు తినమని నిపుణులు సలహా ఇస్తున్నారు. అలాగే ప్రొటీన్లు, ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని మాత్రమే తినాలని సూచించారు



### హోళి

రంగుల పండుగ హోళి
రంగు రంగుల పండుగ హోళి
రంగుల హోళి జీవన కేలి
ప్రాచీనమైన పండుగ హోళి
పాటల పండుగ హోళి
ఆనందాల పండుగ హోళి!!

మోదుగు పూలచే రంగులతో ఆటపాట
పిల్లల పాటల హోళి
పొద్దంతా పాటల పండుగ
రంగుల హరివిల్లు హోళి!!

తెలంగాణ యాసలో పాటల హోళి

వసంత ఋతువు రాకతో వచ్చే పండుగ
పాటలతో మొదలయ్యే పండుగ
పది రోజుల పాటల పండుగ

మగవారు కొలలతో ఆట ఆడే పండుగ
స్త్రీల చప్పట్లతో పాటల పండుగ
ప్రకృతితో ముడిపడిన పండుగ హోలీ
పల్లె పల్లె నా పాటల పండుగ!!

రచన:
దేవులపల్లి రమేశ్
నంగునూర్, సిద్ధిపేట
9963701294

## ఇవి పాటిస్తే మీ బంధానికి ఢోకా ఉండదు



భార్య భర్తల మధ్య ప్రేమ, కోపం, పగ వంటి ఎమోషన్స్ చాలా ముఖ్యమైనవి. ఈ అంశాలన్నీ సంబంధాలను బలంగా, అందంగా చేస్తాయి, కానీ కొన్నిసార్లు మీ సంబంధాలు విడిపోవడానికి దీర్ఘకాలిక కోపం, పగ వంటివి కూడా కారణం అవ్వొచ్చు. వీటి కారణంగా భార్యాభర్తల మధ్య సంబంధం ఎల్లప్పుడూ ఒడిదుడుకులతో మారిపోవచ్చు. వివాహ సంబంధం అన్ని సంబంధాల కంటే ప్రత్యేకమైనది. అంతటి ప్రత్యేకమైన బంధంలో కోపం, బాధ, చిరాకు వంటివి చాలా సహజం. అయితే వివాహ బంధంలో ఉన్నప్పుడు భార్య భర్తకు కొన్ని విషయాల గురించి అస్సలు చెప్పకూడదు. అవి భర్తను వెంటాడుతూనే ఉంటాయి. అలాగే మీ బంధంలో గొడవలకు కూడా కారణమవుతాయి. ఆ విషయాలు ఏంటి? ఏ విషయాలను చెప్పకూడదు అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**అనుమానం అసలే వద్దు**

మీ భర్త నుండి ఏదైనా సమస్య గురించి లేదా వేరే వ్యక్తుల గురించి సమాచారం అడిగి తెలుసుకోవడం మీ భర్తను మానసికంగా కుంగిపోయే విధంగా చేస్తుంది. ఇది ఒక రకంగా అనుమానమే అవుతుంది. తమ భార్యలు వేరొకరి గురించి సమాచారం అడిగితే పురుషులు తట్టుకోలేరు. ఇది మీ సంబంధంలో చీలికకు కూడా కారణమవుతుంది. మీరు ఈ విధంగా వేరొకరి గురించి సమాచారాన్ని ఎందుకు సేకరిస్తున్నారో రహస్యంగా తెలుసుకోవడానికి ప్రయత్నించే అవకాశం పెరుగుతుంది. తద్వారా మీ బంధంలో సమస్యలు పెరిగిపోతాయి.

**ఇతర మగాళ్లను పొగడడం మానుకోవాలి**

మీ భర్త ఎంత విశాల దృక్పథం కలిగి, స్నేహపూర్వకంగా ఉన్నా.. మీరు ఇతర పురుషులను అతని ముందు పొగడడం, లేదా వేరే పురుషుడు మిమ్మల్ని మీ భర్త ముందు పొగిడినా అది వారికి అస్సలు నచ్చదు. ముఖ్యంగా మీరు వేరే పురుషుడి ఆస్తి, అందం, వారి ఆర్థిక ప్రభావం గురించి మీ భర్త ముందు ప్రస్తావిస్తే అది వారిని ఎల్లప్పుడూ వెంటాడుతూనే ఉంటుంది. ఈ విషయాన్ని మీ భర్తలు మీతో చెప్పకపోయినా, వారి మనసులో దీని గురించి మాట్లాడుకునే ఉంటారు.

**పక్కవారితో పోల్చొద్దు**

మీరు మీ భర్తను ప్రశంసించకపోయినా, అతను బాధపడడు, కానీ అతన్ని ఎప్పుడూ వేరొకరితో పోల్చకండి. పోల్చడం వల్ల వారు మీ గురించి ఆందోళన చెందుతారు. అది మీ సంబంధాన్ని నాశనం చేసే విధంగా దారితీస్తుంది. వేరొకరియం పోలుస్తూ మీరు చెప్పే ప్రతి మాట వారి జ్ఞాపకంలో ఉంటుంది. దీనివల్ల సంబంధాలు దెబ్బతినే అవకాశం ఎక్కువ. ముఖ్యంగా మీరు మీ భర్త ఆర్థిక స్థితి, ఆస్తులు, కుటుంబాన్ని వేరొకరితో పోల్చినప్పుడు వారికి అస్సలు నచ్చదు.




# హిందీలోకి లక్ష్మి రాయ్ జనతా బార్

రాయ్ లక్ష్మీ ప్రధాన పాత్రలో వచ్చిన 'జనతా బార్'కి రమణ మొగిలి దర్శక, నిర్మాతగా వ్యవహరించారు. ఇక ఈ సినిమా గత ఏడాది చివర్లో ఆడియెన్స్ ముందుకు వచ్చింది. తెలుగు, తమిళంలో మంచి రెస్పాన్స్ అందుకున్న ఈ మూవీ ఇప్పుడు కన్నడ ఆడియెన్స్‌ను మెప్పిస్తోంది. ఇక త్వరలోనే ఈ మూవీని కేరళ, హిందీ ఆడియెన్స్‌ను అలరించేందుకు సిద్ధం అవుతోంది. అన్ని భాషల్లో థియేట్రికల్ రన్‌ను పూర్తి చేసుకున్న తరువాత ఓటీటీ ప్రేక్షకుల ముందుకు చిత్రం రానుంది.


స్పోర్ట్స్, రివేంజ్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రంలో అమీక్షా పవర్, అమన్ ప్రీత్ సింగ్, దీక్షా పంత్, శక్తి కపూర్, అనూప్ సోనీ, ప్రదీప్ రావత్, సురేష్, భూపాల్, విజయ్ భాస్కర్, గోవర్ధన్, "మిర్చి" మాధవి, రమ్య తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఇక క్రీడల్లో మహిళలపై జరిగే వేధింపులు, ఎదురయ్యే చేదు అనుభవాల చుట్టూ ఈ కథను అల్లారు. తన సోదరికి జరిగిన అన్యాయాన్ని బయట పెట్టి, ప్రతీకారం తీర్చుకునే రివేంజ్ డ్రామాగా ఈ 'జనతా బార్' మూవీని అద్భుతంగా తెరకెక్కించారు. అశోక్ రాజా, సుచిత్ర చంద్రబోస్, అజయ్ సాయి ఈ సినిమాలోని పాటలకు కొరియోగ్రఫీ చేశారు. డ్రాగన్ ప్రకాష్ ఈ మూవీలోని ఫైట్స్ కంపోజ్ చేశారు.

# 'కింగ్ 100'లో టబు..!

కుర్ర హీరోలతో పోటీగా సినిమాలు చేస్తూ వెండితెర పై సందడి చేస్తున్నారు అగ్ర కథానాయకుడు నాగార్జున. గతేడాదిలో రెండు చిత్రాల్లో కనిపించి ఆకట్టుకున్న ఆయన ఇప్పుడు తన వందో సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. ఇందులో సీనియర్ నటి టబు నటించనున్నట్లు ఎప్పటి నుంచో వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ విషయంపై నాగార్జున ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. తాను, టబు ఎన్నో ఏళ్లుగా స్నేహితులమని తెలిపారు. ఆమె ఇండస్ట్రీకి వచ్చినప్పటి నుంచి తెలుసన్నారు. వందో సినిమా చేస్తున్నా అని తెలియగానే అందులో భాగం కావాలని టబు కోరుకున్నట్లు చెప్పారు. దీంతో ఎన్నో రోజుల నుంచి వస్తోన్న వార్తలకు మరింత బలం చేకూరింది. గతంలో వీరిద్దరూ 'నిన్నే పెళ్లాడతా', 'ఆవిడా మా ఆవిడే'లో నటించిన విషయం తెలిసిందే.

ఇక ఈ సినిమా గురించి నాగార్జున మాట్లాడుతూ.. "ప్రేక్షకుల అభిరుచులు వేగంగా మారుతున్నాయి. మేం వాళ్ల కోసం ప్రత్యేకమైన చిత్రాన్ని అందిస్తున్నామని అందరికీ తెలియాలి. ఆడియన్స్ వాస్తవికతకు దగ్గరగా ఉండే వాటిని ఇష్టపడుతున్నారు. అందుకే ఇందులో యాక్షన్ సన్నివేశాలు వీఎఫ్ఎక్స్ ఆధారంగా కాకుండా రియల్‌గా ఉండేలా ప్లాన్ చేస్తున్నాం. కథకు తగ్గట్టు సహజంగా దీన్ని రూపొందిస్తున్నాం" అని నాగార్జున తెలిపారు. రిలీజ్ తేదీ విషయంలో కూడా తాను తొందరపడి నిర్ణయాలు తీసుకోవట్లేదని చెప్పారు.

నాగ్ వందో సినిమా విషయానికొస్తే.. గతేడాది 'కూలీ', 'కుబేర' లాంటి చిత్రాలతో అలరించిన ఆయన తమిళ దర్శకుడు రా.కార్తీక్ దర్శకత్వంలో నటిస్తోన్న చిత్రమిది. 'కింగ్ 100' అనే వర్కింగ్ టైటిల్‌తో ప్రచారంలో ఉంది. యాక్షన్ ప్రధానంగా సాగే ఈ చిత్రంలో నాగార్జున కనిపించే విధానం కొత్తగా ఉంటుందని, ఇందులో ముగ్గురు కథానాయికలు ఉండనున్నట్లు సమాచారం.



# కోలివుడ్ లవర్ బాయ్‌కి జోడిగా.. మృణాల్ ఠాకూర్ !

కోలీవుడ్ స్టార్ హీరో శింబు, దర్శకుడు శ్వేత్ మారిముత్తు కాంబోలో తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు 'గాడ్ ఆఫ్ లవ్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను పరిశీలిస్తున్నారట. పేరుకు తగ్గట్టే ఇది ఒక రొమాంటిక్ యాక్షన్ ఫాంటసీ మూవీ అని తెలుస్తోంది. గతేడాది 'డ్రాగన్' సినిమాతో మంచి హిట్ కొట్టిన అశ్వత్ మారిముత్తు, ఈసారి శింబు తో గట్టిగానే ప్లాన్ చేస్తున్నారు. ఏజీఎస్ ఎంటర్టైన్మెంట్ ఈ సినిమాను గ్రాండ్‌గా నిర్మిస్తోంది. అయితే తాజాగా టాలీవుడ్‌లో 'సీత'గా వెలిగిపోయిన మృణాల్ ఠాకూర్, ఎట్టకేలకు తమిళ ప్రేక్షకులను పలకరించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందట. ఇన్నాళ్లూ మంచి కథ కోసం వెయిట్ చేసిన ఈ బ్యూటీ, ఈ మూవీలో శింబు (STR) సరసన మృణాల్ హీరోయిన్‌గా ఫిక్స్ అయినట్లు వార్తలు వస్తున్నాయి. మొత్తానికి టైటిల్‌కి తగట్టుగానే ఈసారి శింబు-మృణాల్ జోడీతో బాక్సాఫీస్ వద్ద మేజిక్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు మేకర్స్.

ప్రస్తుతం ఈ సినిమా ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఏప్రిల్ నుంచి షూటింగ్ మొదలుపెట్టి, సాధ్యమైనంత త్వరగా అంటే 2026 లోనే ఈ సినిమాను థియేటర్లలోకి తీసుకురావాలని చూస్తున్నారు. అంతేకాదు, ఈ సినిమాకు మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించే అవకాశం ఉండటంతో అంచనాలు అప్పుడే పెరిగిపోయాయి. త్వరలోనే మృణాల్ ఎంట్రీపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రానుంది. 'సీతారామం' తర్వాత సౌత్‌లో మృణాల్ చేస్తున్న మరో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ ఇదే కావడంతో ఫ్యాన్స్ ఫుల్ జోష్‌లో ఉన్నారు.

# మారుతికి చుక్కలు చూపిస్తున్న ప్రభాస్ ఫ్యాన్స్.. ఇంటికి 100కు పైగా COD ఫుడ్ ఆర్డర్లు


డైరెక్టర్ మారుతికి ప్రభాస్ ఫ్యాన్స్ చుక్కలు చూపిస్తున్నారు. ప్రభాస్ హీరోగా నటించిన రాజాసాబ్ సినిమాకు మారుతి దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా ఆశించినమేర విజయం సాధించక పోవడంతో అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్టార్ హీరో పిలిచి అవకాశం ఇస్తే ఫ్లాప్ సినిమా ఇచ్చాడని మండిపడుతున్నారు. మారుతి మోసం చేశాడని సోషల్ మీడియాలో ఆయనపై నెగిటివ్ పోస్టులు పెడుతున్నారు. అక్కడితో ఆగకుండా తాజాగా మారుతి ఇంటికి ఏకంగా 100కు పైగా క్యాష్ ఆన్ డెలివరీ ఫుడ్ ఆర్డర్లు పెట్టారు. మారుతి కొండాపూర్ కొల్ల లగ్జరీ విల్లాలో నివాసం ఉంటుండగా అభిమానులు ఆయన నివాసానికి ఆర్డర్స్ పెడుతున్నారు.

స్విగ్గీ, జొమాటా నుండి వరుసగా ఆర్డర్లు రావడంతో సెక్యురిటీ సిబ్బంది షాక్ అయ్యారు. విషయం మారుతికి చెప్పడంతో తాను ఎలాంటి ఆర్డర్స్ పెట్టలేదని వచ్చివారిని వెనక్కి పంపించాలని చెప్పారు. దీంతో ఫుడ్ ఆర్డర్ల వ్యవహారం సెక్యురిటీ సిబ్బందికి తలనొప్పిగా మారింది. ఇదిలా ఉంటే అభిమానుల తీరు దర్శకులను భయాందోళనకు గురి చేస్తోంది. కేవలం మారుతి విషయంలోనే కాకుండా పలువురు స్టార్ హీరోలతో సినిమాలు చేసి ఫ్లాప్ ఇచ్చిన డైరెక్టర్లకు గతంలోనూ ఇలాంటి అనుభవాలు ఎదురయ్యాయి. దీంతో స్టార్ హీరోలతో సినిమా అంటేనే దర్శకులు వణుకుతున్నారు.



# రెండో భర్త కోసం సంచలన నిర్ణయం

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత)వ్యక్తిగత జీవితం ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూనే ఉంటుంది. నాగ చైతన్యతో విడాకుల తర్వాత తన కెరీర్‌పై ఫోకస్ పెట్టిన సామ్, గత ఏడాది డిసెంబర్‌లో బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరును భూత శుద్ధి పద్ధతిలో వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం వీరిద్దరూ తమ ప్రొఫెషనల్ లైఫ్‌లో ఎంతో బిజీగా ఉన్నారు. తాజాగా, సమంత తన భర్త రాజ్ కోసం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సోషల్ మీడియాలో పలు పోస్టులు చర్చకు దారితీస్తున్నారు. ఫ్యామిలీ మ్యాన్ డైరెక్టర్ రాజ్ నిడిమోరు క్రియేటర్ గా సమంత ప్రధాన పాత్రలో నందినీ రెడ్డి దర్శకత్వంలో 'మా ఇంటి బంగారం' అనే ఫ్యామిలీ, యాక్షన్, డ్రామాగా తెరకెక్కుతోంది. ఈ సినిమా టైటిల్ కార్డులో సమంత తన పేరును ''సమంత నిడిమోరు''గా మార్చుకోబోతోందని సమాచారం. గతంలో చైతన్యతో పెళ్లయ్యాక తన పేరును సమంత అక్కినేనిగా మార్చుకున్న సామ్, ఇప్పుడు రెండో భర్త ఇంటి పేరును తన పేరు పక్కన చేర్చుకోవాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఫ్యామిలీ, యాక్షన్ డ్రామాగా వస్తున్న ఈ చిత్రం ద్వారా సమంత మళ్ళీ ఫామ్‌లోకి వస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు. అయితే ఈ పేరు మార్పు ఆమె కెరీర్‌కు ఎంతవరకు కలిసొస్తుంది? ఈ సెకండ్ ఇన్నింగ్స్‌లో సామ్ మళ్ళీ నెంబర్ వన్ హీరోయిన్‌గా నిలబడుతుందా లేదా అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. రాజ్ పేరు సామ్ కెరీర్‌కు ప్లస్ అవుతుందా? లేక ఇండస్ట్రీకే దూరం అయ్యేలా చేస్తుందా? అని నెటిజన్లు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు అయితే కెరీర్ మళ్లీ ఫామ్‌లోకి రాబోతున్న సమయంలో ఇలాంటి నిర్ణయం అవసరమా?అని అంటున్నారు.



Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/[illegible]Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangan[illegible]500035. EDITOR: SITARALLA SRIRAMULU , RNI. No. TELTEL/2015/[illegible]4. Cell: 9966443465